# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 11, మార్చి 2026 | 16 పేజీలు





## ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని





# నేడు పేదలకు.. పట్టాలు పంపిణీ




2వ పేజీలో...


**ఇండ్ల మంజూరు పత్రాలు అందజేత..**

**భూదాన్ నిర్వాసితుల కన్నీరు తుడిచేందుకు సిద్ధమైన మంత్రులు..**

**ఇచ్చిన గడువు కంటే నాలుగు రోజుల ముందే 'వెలుగుమట్ల' బాధితులకు విముక్తి**

**311 మందికి పట్టా, ఇందిరమ్మ ఇల్లు..**

**మరో 101 మందికి ఇంటి నిర్మాణ పత్రాలు**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కోల్పోయిన అర్హులైన పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు సంబంధించి పట్టాలు పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం మంజూరు పత్రాలను పంపిణీ చేయనుంది. ఈ మేరకు బుధవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొని పేదలకు పట్టాలు అందచేయనున్నారు.




## పట్టాదారుకి నోటీస్ ఇవ్వకుంటే ..

# సర్వే చెల్లదు

**వివరాలను విధిగా జిల్లా గెజిట్లో ప్రకటించాలి**

**ఖచ్చితమైన హద్దుల నిర్ధారణ ప్రధానం**

**సర్వే అండ్ బౌండ్రీస్ చట్టం చెప్పిందేమిటి**

**అశ్వారావుపేట రెవెన్యూ చేస్తున్నదేమిటి**

**దొంతికుంట లోతట్టులో ముదురుతున్న వివాదం**

**హడావిడి మార్కింగ్‌కోసం ఇరిగేషన్ తహతహ**

**వీళ్ళకి ఎందుకింత కంగారంటూ బాధితుల అనుమానం**

**బఫర్‌జోన్ డిసైడయితే నష్టపరిహారానికి పిటిషన్లు**

**అశ్వారావుపేట, ప్రభాతవార్త**
దొంతికుంట చెర్వు లోతట్టులోని పట్టాభూముల సరిహద్దు వివాదం చిలికి చిలికి గాలివానయి పెనుదుమారాన్ని రేపుతున్నది. రూ.5కోట్ల పై చిలుకు జిల్లా మినరల్ ఫౌండేషన్ నిధులతో దీనికి బొట్టూకాటుక పెట్టి పెళ్ళి కూతురిలా అలంకరించేందుకు పాలకులు ఓ పక్క ఉవ్విళ్ళూరుతుంటే.., మరో వైపు దక్షిణదిక్కు లోతట్టులోని పట్టా భూముల యజమానుల అభ్యం తరాలు.. అధికారులకు




16 లో..


# నిఘా నేత్రం ఆగిందా.. ఆపారా?

**ఇల్లందు సబ్ డివిజన్ కార్యాలయంలో 'కోటరి' రాజ్యం?**

**నిఘా కెమెరాలు పనిచేయకపోవడం వెనుక అనుమానాలు**

**అధికారికి చేరువలో 'కోటరి' హవా అన్న ఆరోపణలు**

**సామాన్యుల ఫైళ్లు పెండింగ్.. కోటరి ఫైళ్లు క్షణాల్లో క్లియర్?**

**అధికారి ఛాంబర్‌లో గంటల తరబడి సమావేశాలపై ప్రజలు ఆగ్రహం**

**నిఘా పునరుద్ధరించాలి.. కోటరి వ్యవస్థపై చర్యలు తీసుకోవాలి**

**ఇల్లందు, మార్చి 10 ప్రభాతవార్త:**

ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వ కార్యాలయం.. ఇప్పుడు అనుమానాల కేంద్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇల్లందు

**వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కావొద్దు**

**టెలీకాన్ఫరెన్స్‌లో ఆదేశించిన కలెక్టర్ అంకిత్**

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త:**
జిల్లాలోని విద్యాసంస్థలు, వసతి గృహాల్లో కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ తో కలిసి





2వ పేజీలో...

## పట్టాదారుకి నోటీస్ ఇవ్వకుంటే "సర్వే" చెల్లదు

మొదటి పేజీ తరువాయి..

ఊపిరిసలపనీయకుండా చేస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కోటానుకోట్ల నిధులతో ఆధునీకరణ లేదా సుందరీకరణ పేర్లతో ఈసాగునీటి వనరుని "నిరంతరాభివృద్ధి" చేస్తున్న నేపధ్యంలో ఈరోజున ఇప్పటి వారి వంతువచ్చింది. సరే అది వేరే అంశం కాగా.,తాజా "అభివృద్ధి" పనుల సావకాశం నిమిత్తం.,లోతట్టులో చెర్వుకి దీనికి ఆనుకుని ఉన్న కొన్ని పట్టాభూములకు మధ్యన హద్దులు నిర్ణయించాల్సి వచ్చింది. కాగా రెండు మాసాల క్రితం అటు ఇరిగేషన్ ఇటు రెవెన్యూ లు "డిమార్కేషన్" కోసం కేవలం ఒకరిద్దరు పట్టాభూముల యజమానులకు మాత్రమే సర్వే నిమిత్తం "నోటీసులు" ఇవ్వడం జరిగింది. కానీ ఆర్ఎస్ నెంబర్: 1333 లోని మరికొందరు రిజిస్టర్డ్ డాక్యుమెంట్‌హోల్డర్లను పట్టించుకోకుండా వదిలేశారు. వీళ్లకి ఈ నెంబర్‌లో స్థలాలున్నాయనే స్పృహకూడా లేకుండా పోయింది. 2017 నుంచీ వీళ్ళు సంబంధిత అధికారులకు దరఖాస్తులు పెడుతూనే ఉన్నారు. దొంతికుంట చెర్వు హద్దులు నిర్ధారించినప్పుడు తమ భూములను పరిగణలోకి తీసుకుని నోటీస్ ఇచ్చి.,తమ సమక్షంలోనే సర్వేచేయాలని అందులో పలుమార్లు కోరినా పెడచెవిన పెట్టారు.

### పట్టాదారుకి విధిగా నోటీస్ ఇవ్వాలి : మద్రాస్ హైకోర్ట్

రుక్మయ్యానాచియార్ వర్సెస్ పిఎంఎస్ మహ్మద్‌అమీనా కేసులో మద్రాస్ హైకోర్టు (మధురైబెంచ్) ఇదే విషయానికి సంబంధించి స్పష్టత ఇచ్చింది. జస్టిస్ ఎన్ శేషసాయి ఎస్ఎ(ఎండి) నెంబర్: 663/2015 పై 29.09.2020 తేదీన ఇచ్చిన తీర్పులో "సర్వే అండ్ బౌండ్రీ ఏక్ట్" లోని అనేక సెక్షన్లను ఉదహరించారు. అందులో ప్రధానంగా చెప్పిందేమంటే.,సెక్షన్ : 9 ప్రకారం సంబంధిత సర్వే అధికారి రెండు సర్వేనెంబర్లమధ్యన హద్దుల నిర్ణయం చేసే సందర్భంలో దీనికి ముందుగా ఇక్కడ అవసరమున్న పట్టాదారులెవరో నక్షా ప్రకారం గుర్తించి.,వారికి విధిగా ముందస్తు నోటీస్‌లివ్వాలి. సెక్షన్ :10 ప్రకారం సర్వే అనంతరం దానికి సంబంధించిన సమగ్ర వివరాలను ఆన్‌రికార్డ్‌గాపట్టాదారులకు (ఎఫెక్టెడ్ పీపుల్) అందజేయాలి. అలానే సెక్షన్ : 13 ద్వారా అండర్‌సెక్షన్ 5 కింద ఈ సర్వే వివరాలు (సెక్షన్లు 9,10,11,12ఎ,12బి) పారదర్శకమని, ఇందులో ఏవిధమైన ఆశ్రిత పక్షపాతం జరుగలేదని ధైర్యంగా నిలబడేందుకుగానూ సమాచారాన్ని జిల్లా గెజిట్‌లో పబ్లిష్ చేయడమే కాకుండా.,గ్రామ చావడిలో ప్రజలంతా చూసుకునేందుకు వీలుగా ప్రదర్శించాలి. ఇందులో ఇంత కథ ఉండగా సర్వే నెంబర్: 1333 లో రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు గల వారికి నోటీస్ ఇవ్వకుండా అటు ఇరిగేషన్ ఇటు రెవెన్యూలు ఏవిధంగా ఏకపక్షంగా మార్కింగ్ ఇస్తాయో అర్ధంకావడంలేదంటున్నారు బాధితులు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని, ఖచ్చితమైన హద్దులు నిర్ణయింపబడితేనే గానీ తమ పట్టాభూమిలో బఫర్‌జోన్ ఎంత ఉన్నదో అవగాహన వస్తుందని, అసలామాటకొస్తే తమ భూమే చెర్వులోకి వెళ్ళలేదని (ఎఫ్‌టిఎల్) గ్యారంటీ ఏమిటనీ, వీటన్నింటికీ సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్తితి ఎదురవుతుందని ఓ పట్టాదారు కోటగిరి రామ మోహన్‌రావు ప్రభాతవార్తకు తెలిపారు. తమ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ వివరాలతో సహా జతచేసి., మొన్నటికి మొన్న ఇరిగేషన్ వారికి విజ్ఞప్తి చేశామని, సర్వే చేసేప్పుడు తమకు విధిగా నోటీస్ ఇవ్వాలని అందులో కోరినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన నొచ్చుకున్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు, ఆర్‌సీవోలు, ఇతర అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా విద్యాసంస్థల్లో ఆహార భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యాలయాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై పూర్తి బాధ్యత సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులదేనని స్పష్టం చేశారు. కలుషిత ఆహార ఘటనలపై కేవలం వంటవారు లేదా వార్డెన్లపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఆర్‌సీవోలు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా స్థాయి అధికారులపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల మణుగూరులోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కలుషిత ఆహార ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రాథమిక సమాచారం ప్రకారం కొందరు విద్యార్థినులు తమ తల్లిదండ్రులు ఇంటి నుండి తీసుకువచ్చిన బిర్యానీ, మాంసాహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైనట్లు వెల్లడైంది. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కమిటీ సభ్యులు ముందుగా వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన తరువాత మాత్రమే విద్యార్థులకు వడ్డించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యమైనది, పరిశుభ్రమైనది, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాసంస్థలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్ల క్ష్యం సహించబోమని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## ప్రజా ప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమావేశమై ఈ నెల 12వ తేదీన ప్రజా ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడిందని తెలిపారు. ఈ కార్యాచరణను గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో ప్రజా ప్రతినిధులు నిర్వర్తించాల్సిన బాధ్యతలు, పాత్రపై అవగాహన కల్పించాలి అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవాల్సిన చర్యలపై కూడా వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, మున్సిపల్ చట్టాలపై కూడా ప్రజా ప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించాలని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్ల సహాయంతో సులభంగా అర్థమయ్యే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుకు శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలు, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈ-ఆఫీస్ విధానంలో పెండింగ్ ఫైళ్లను వేగవంతంగా క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను దశల వారీగా త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిపిఒ సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, మున్సిపల్ కమిషనర్లు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంగారంలో డ్రైనేజీ కాలువల పూడికతీత

కాటారం, మార్చి 10, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం గ్రామంలోని ప్రధాన వీధుల్లోని డ్రైనేజీ కాలువలను గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రం చేశారు. ప్రభుత్వం సూచించిన పది ముఖ్యమైన అంశాలలో మొదటిదైన పరిసరాల పరిశుభ్రత కింద పనులను చేపట్టారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలవకుండా ఉండేందుకు, దోమల వ్యాప్తిని అరికట్టి సీజనల్ వ్యాధులు రాకుండా చూడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. గంగారం సర్పంచ్ బండం శోభారాణి–రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ పర్యవేక్షణలో కాలువలలోని పూడికను తొలగించి, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 6 నుండి జూన్ 12 వరకు కొనసాగే ఈ 99 రోజుల ప్రణాళికలో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా ఈ ప్రణాళిక ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యం

**-మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్**

**-గుండ్రాత్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు..**

**-75 గేదేలు, ఆవులకు టీకాలు వేసినట్లు వెల్లడి**

కాటారం, మార్చి 10, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో గ్రామంలోని సుమారు 75 గేదేలు, ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ పశుపోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ..పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ వ్యాధి సోకితే పశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, పాల ఉత్పత్తి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు. వర్షాకాలం, చలికాలం వంటి సమయాల్లో ఈ వ్యాధి ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కావున ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానా బేగం, స్థానిక రైతులు, పశుపోషకులు పాల్గొన్నారు.



## పశువులకు ముందస్తు గాలికుంటు నివారణ టీకాలు

మహాదేవపూర్, మార్చి 10, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కుదురుపల్లిలో మూడు నెలలు పైబడిన పశువులు, గేదెలకు మహాదేవపూర్ వెటర్నరీ అసిస్టెంట్ కస్తూరి నాగభూషణం గాలికుంటు నివారణ టీకాలు వేశారు, పశు గేదెలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని గ్రామస్తులకు సూచించారు, గాలికుంటు వ్యాధి రహిత గ్రామంగా కుదురుపల్లిని తీర్చిదిద్దాలని వారు అన్నారు.

## పెన్నులు, ఫ్యాడ్లు పంపిణి

తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



రాగమయి దయానంద్‌కు చెందిన ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల చేత పరీక్షలు మంచిగా రాస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కటికి కిరణ్‌కుమార్, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, ఉపాధ్యాయులు ఉంగరాల వెంకటేశ్వర్లు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, షేక్ జమాల్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో నోట్ పుస్తకాలు పంపిణి

తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామచంద్రాపురంకు చెందిన రేగళ్ళ ఉదయ పుట్టిన



రోజు సందర్భంగా తల్లిదండ్రులు రేగళ్ళ దివ్య, రామారావులు అంగన్‌వాడీ సెంటర్‌కు బహుకరించిన నోట్ పుస్తకాలను రామచంద్రాపురం సర్పంచ్ తోట రామారావు, ఉప సర్పంచ్ నునావత్ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రవి అందజేశారు. కుమార్తె జన్మదినం సందర్భంగా పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.

## ముచ్చర్ల సర్పంచ్ ఆధ్వర్యంలో పైప్ లైన్ కు మరమ్మతులు

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోసర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యం లో మంచినీటి పైప్లైన్ కు మంగళవారం మరమ్మతులు నిర్వహించారు. వేసవికా లం దృష్ట్యా మంచినీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా పైప్లైన్ కు మరమ్మతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.





## వైద్య వృత్తి ఒక సేవా మూర్తి

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఘనంగా వీడ్కోలు.**

**ఖమ్మం డిప్యూటీ అడిషనల్ డీఎంహెచ్‌వో చందు నాయక్.**

ఏన్కూరు,మార్చి 10, ప్రభాత వార్త :

వైద్య వృత్తి ఒక సేవామూర్తి అని ఖమ్మం డిప్యూటీ అడిషనల్ డీఎంహెచ్‌వో చందు నాయక్..సత్తుపల్లి డిప్యూటీ అడిషనల్ డీఎంహెచ్‌వో ప్రదీప్ బాబు అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు డాక్టర్ భూక్యా రాములు.. డాక్టర్ ఆర్. మోనిక పీజీ ఉన్నత విద్యను



అభ్యసించేందుకు వెళ్లనున్న సంద ర్భంగా వారికి ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా రాములు ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.డి (ఈఎన్‌టీ) చదువుకోగా.. డాక్టర్ ఆర్.మోనిక గైనకాలజీ పీజీ చదువు కోడానికి సిద్ధిపేటకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులను ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం డిప్యూ టీ అడిషనల్ డీఎంహెచ్‌వో చందు నాయక్..సత్తుపల్లి డిప్యూటీ అడిషనల్ డీఎంహెచ్‌వో ప్రదీప్ బాబు హాజరై మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవ లందిస్తున్న వైద్యులు ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా వైద్య రంగంలో మరింత నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మెరుగైన వైద్యసేవలుఅందిం చగలరని వారు అన్నారు. వైద్య వృత్తి ఒక సేవామూర్తి అని..నిబద్ధతతో పని చేస్తూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని వారు సూచించా రు. పీజీ చదువులకు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొంటూ..భవిష్యత్తు లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాం క్షి ంచారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరో గ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## బురద రాఘవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుక లు.

ఏన్కూరు, మార్చి 10, ప్రభాతవార్త :

మండల పరిధిలోని బురద రాఘవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షికోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయు లు..మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి మండల తహసీల్దార్ సిహెచ్ శేషగిరిరావు ముఖ్య అతిథిగా హా జరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడు తూ..పదో తరగతి విద్యార్థులు త్వరలో జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సమయపాలనతో చదువుకు ప్రాధాన్యం ఇ వ్వాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలను పాటిస్తూ ప్రతి రోజు పాఠ్యాంశాలను పునర్విమర్శ చేయాలని..క్రమశిక్షణతో కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థు లు ప్రదర్శించిన వివిధ కళాప్రదర్శనలు..సాంస్కృతిక నృత్యాలు.. దేశభక్తి గీ తాలు..నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి హాజరైన అతిథులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పం చ్ సాగబోయిన రాణి, ఉప సర్పంచ్ బరపాటి వెంకటనారాయణ, ఏన్కూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యుడు నాగరాజు, మూలపోచారం పాఠశాల హెచ్ఎం వేణు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ లావణ్య, తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలురు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేము రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.






## సీతారామపురంలో దొంగల హల్‌చల్‌మినీ ఏటిఎం సెంటర్ లో చోరీ

అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 10;



సీతారామపురం గ్రామంలో దొంగలు సోమవారం రాత్రి హల్ చల్ చేశారు. గ్రామానికి చెందిన నిమ్మల మంజుల (తెల్లకుల వీరమ్మ)కు చెందిన తేజ మినీ ఏటీఎం సెంటర్లో చోరీ చేశారు, ఈ ఘటనలో సుమారు 2 తులాల బంగారం, 15 తులాల వెండి మరియు 15,000 రూపాయల నగదు దొంగలు అపహరించినట్లు ఏటీఎం సెంటర్ నిర్వాహకులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు

**ప్రతి రైతు విధిగా పశువులకు టీకాలు వేయించాలి**

**మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు**

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలను వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి.నాగులు తెలిపారు. కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో మంగళవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గేదెలు, ఆవులకు ఉచితంగా గాలికుంటు టీకాలను వేయడం జరిగింద న్నారు. టీకాల కార్యక్రమాన్ని స్థానిక సర్పం చ్ అజ్మీర ద్వాలి చిన్ననాయక్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.నాగులు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మండల పరిధిలోని గ్రామాలలో గేదెలు, ఆవులకు ఏప్రిల్ 9 వరకు ఉచిత గాలి కుంటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు



తెలిపారు. రైతులు నాలుగు నెలలు పైబడిన గేదెలు, ఆవులలకు ఈ ఉచిత టీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. లేని యెడల పాడి పశువులు వ్యాధి బారిన పడి నష్టపోతారన్నారు. గ్రామాలకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేయడానికి వచ్చినప్పుడు రైతులు ఆధార్, మొబైల్ నెంబర్ దగ్గర ఉంచు కొని పశువుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని కోరారు. మొబైల్ కు వచ్చే ఓటీపీ ద్వారా పశువు వివరాలు ఆన్లైన్లో నమోదు కావడం జరుగుతుం దన్నారు. మండలం లోని ప్రజా ప్రతి నిధులు, పాడి రైతులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ నాగులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, పశు వైద్య సిబ్బంది, గ్రామ స్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**పెనుబల్లి, మార్చి 10, ప్రభాతవార్త:** టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఏ ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం భోజన విరామ సమయంలో కే.జీ.బీ.వీ.ఉప్పలచలక సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎం.ఆర్.సి నందు నల్ల రిబ్బన్ లు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో విలీనం చేసి అప్పటి ప్రభుత్వ పే స్కేలును అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం చాలీచాలని వేతనాలతో కాలం వెళ్ళదీస్తూ బ్రతుకు జీవుడుగా ఉద్యోగం చేస్తున్నామని, కుటుంబ పోషణ కూడా కష్ట సాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ స్థిరమైన వేతనం, భద్రత లేకుండా పని చేయటం చాలా బాధాకరమని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం కొంత కనికరంతో స్పందించి కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని, వారికి సమాన పనికి సమాన వేతనంలో భాగంగా బేసిక్ పే వర్తింపజేయాలని, వాళ్ల సర్వీసుకు రక్షణ కల్పిస్తూ, రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు వర్తింపజేయాలని, 29 రోజులపాటు చేసిన సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, కేర్ టేకర్ ను నియమించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు హనుమంతు, పుల్లారావు, రమేష్ . కేజీబీవీ ఎస్ఓ వెంకటరమణ , అరుణ, రమేష్, ప్రకాష్, హుస్సేన్, గోపి పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో గ్రామాల్లో పరిశుద్ధ్య పనులు



**పినపాక,ప్రభాతవార్త,మార్చి 10:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలో గల 23 పంచాయతీలలో పరిశుద్య పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే దిశగా స్థానిక సర్పంచులు చర్యలు చేపడుతున్నారు. గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీలు, డ్రైనేజీలు శుభ్రపరచడం,చెత్తను తొలగించడం, మురుగునీటి కాలువలను శుభ్రం చేయించడం వంటి పనులు స్వయంగా పర్యవేక్షి స్తున్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిశుభ్ర గ్రామాల నిర్మాణానికి కృషి చేస్తున్నారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,పారిశుధ్య కార్మికులతో కలిసి సర్పంచులు స్వయంగా పనులను పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు సూచిస్తూ గ్రామస్థుల సహకారం కోరుతున్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక తో గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష యమని సర్పంచులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన మహిళను కాపాడిన ముదిగొండ పోలీసులు

**- సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలు రక్షించిన పోలీసులు**



**ముదిగొండ ప్రభాతవార్త:** కుటుంబ తగాదాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం చేసుకోబోయిన ఓ మహిళను ముదిగొండ పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు.ఖమ్మం నగరానికి చెందిన శైలజ అనే మహిళ కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురై ముదిగొండ మండలం గోకినపల్లి జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జి పైనుంచి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న పోలీసులు ఆమెను గమనించి వెంటనే అడ్డుకుని ప్రాణాలు కాపాడారు.అనంతరం సీఐ మురళి ఆదేశాల మేరకు ముదిగొండ పోలీసులు శైలజ కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఆమెను కుమార్తె స్పందనకు అప్పగించారు.ఈ సందర్భంగా సమయానికి స్పందించి మహిళ ప్రాణాలను రక్షించిన పోలీసులను స్థానికులు అభినందించారు.

## మాచినేనిపేట తండా, గుండెపుడి, నరసాపురంలో సామాజిక తనిఖీ గ్రామ సభలు

**- ప్రజలకు వివరాలను వెల్లడించిన తనఖీ బృందం**




**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 10:** ఏప్రిల్ నెల 1వ తేదీ 2024 నుంచి మార్చి 31 వ తేదీ 2025 వరకు మండలంలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహిస్తోంది. అనంతరం ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి తనిఖీల్లో వెల్లడైన వివరాలను ప్రజలకు వివరించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం మాచినేనిపేట తండా, గుండెపుడి, పడమట నర్సాపురం గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీ గ్రామ సభలను నిర్వహించారు. మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీలో మొక్కల పెంపకం కోసం 2 నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్ ఒకటి, భూమి చదురు పనులు 6, 12 చోట్ల చెక్ డ్యామ్ పనులు, సరిహద్దు ప్లాంటేషన్లు 5 పనులు మొత్తం పలు రకాల 33 పనులు చేపట్టారు. ఇక్కడ కూలీల ఉపాధి కూలీలకు రూ 22,45,980లు, సామాగ్రి కోసం రూ1,01,309లు మొత్తం 23,47,289 రూపాయల ఖర్చు జరిగింది. గుండెపుడి గ్రామ పంచాయతీలో మొక్కల పెంపకం కోసం 5 నర్సరీలు, 4 చోట్ల భూమి చదును పనులు, జమాయిల్ ప్లాంటేషన్ ఒకటి, రెండు చోట్ల చెక్ డ్యామ్ పనులు, రెండు చిన్న తరహా నీటి కుంటలు వంటి మొత్తం 18 పనులు చేపట్టారు. ఈ గ్రామ పంచాయతీలో రూ27,80,075లు కూలీల వేతన చెల్లింపు, సామాగ్రి కోసం రూ 77,403లు మొత్తం రూ 28,57,478 లు ఖర్చు చేశారు. పడమట నరసాపురం గ్రామ పంచాయతీలో 2 నర్సరీలు, 5 బౌండరీ లైన్ నర్సరీలు, 3 భూమి చదును పనులు, 5 చోట్ల చెక్ డ్యామ్ పూడిక తీత పనులు, ఒక చోట చెరువులో పూడికతీత పని మొత్తం 18 రకాల పనులను చేపట్టారు. ఇక్కడ రూ 20,68,455లు కూలీలకు వేతనాలు చెల్లించగా, 67,723 రూపాయలు సామాగ్రి కోసం ఖర్చు చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులతో పాటు రికార్డులను పరిశీలన, ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన వివరాలను కూడా తనిఖీ బృందం సమగ్రంగా పరిశీలన చేసింది. పరిశీలనకు సంబంధించిన నివేదికను గ్రామసభలో ప్రజలకు చదివి వినిపించారు. సభలో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, ఫిర్యాదులను సైతం సామాజిక తనిఖీ బృందం నమోదు చేసుకుంది. ఈ గ్రామ సభల్లో సర్పంచులు లకావత్ రెడ్డి, సంఘం లక్షీ మ్మ కుమారి, భూక్యా అరుణ, పంచాయతీ పాలకమండలి సభ్యులతోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మండల పరిధిలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన నారాయణరావుపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి ఈ టోర్నమెంట్ పోటీలను దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య చెరుపల్లి గ్రామానికి చెందిన సినీ దర్శక నిర్మాత పాకలపాటి విజయ వర్మ స్థానిక సర్పంచ్ కల్లూరి ఆదినారాయణలు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహభావాన్ని పెంపొందించుతాయని తెలిపారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిథులు కొద్దిసేపు బౌలింగ్ బ్యాటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో ముర్రం వీరభద్రం పాకాల పాటి శ్రీను వర్మ టోర్నమెంట్ నిర్వాహకులు పలువురు గ్రామ పెద్దలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో తరగతి ఉద్యోగులకు యూనిఫామ్ తప్పనిసరి..?

**- కలెక్టర్ సారు ఒకసారి ఆలోచించండండి...**

**కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త :**



కలెక్టరేట్లోని వివిధ విభాగాల్లో పని చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు జీన్స్, టీషర్ట్స్ ధరించొద్దంటూ పలువురు చెప్తున్నారు. పురుష ఉద్యోగులు తెల్లని నూలు వస్త్రాలు, మహిళా ఉద్యోగులు చీరలు, ఇతర సంప్రదాయ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. అటెండర్లు, నాలుగో తరగతి ఉద్యోగులు తప్పనిసరిగా తెలుపు రంగు షర్టు, ప్యాంటు ధరించాలని, డీపీఆర్వో కార్యాలయంలోని ఫొటో, వీడియోగ్రాఫర్లు విధిగా డ్రెస్కోడ్ పాటించాలి. నాలుగో తరగతి ఉద్యోగులు కచ్చితంగా ధరించాలని, సాధారణ దుస్తులలో హాజరు కావడంతో సిబ్బంది ఎవరు, సామాన్య ప్రజలు ఎవరు? అర్థం కావడం లేదని, అందుకే కచ్చితంగా నాలుగో తరగతి ఉద్యోగులు యూనిఫామ్ ధరించాలని, ఈ నిబంధన ఐడిఓసి లో అమలు జరిగేలా కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు చెప్తున్నారు.

## గురుకులాలన నిర్వీర్యానికి కుట్ర..

**- ఏస్సి, ఎస్టీ,మైనార్టీల వ్యతిరేకి రేవంత్**

**- గురుకులాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు**

**- మణుగూరు బిసి గురుకుల ఘటనపై ప్రభుత్వ స్పందన లేదు**

**- భద్రాది జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు**

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి,ప్రభాతవార్త, మార్చి ,10 :**



బడుగు బలహీన వెనుకబడిన తరగతుల పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం పరితపించిన బి ఆర్ ఎస్ బాస్ కేసీఆర్ గురుకుల విద్యను చేరువ చేస్తే కాంగ్రెస్ పాలన ఆ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు పెద్ద ఎత్తున కుట్ర చేస్తుందని బి ఆర్ ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. సోమవారం మణుగూరు బిసి గురుకులం లో విద్యార్థినులు 17 మంది అస్వస్థతకు గురైన ఘటన పై రేగా ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక మోనిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవంత్ పాలన పై మండి పడ్డారు. తెలంగాణా వ్యాప్తంగా గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలన 127 మంది గురుకుల విద్యార్థులను తమ నిర్లక్ష్యపు విధానాలతో పొట్టన బెట్టుకుందని ఆరోపించారు. విలువల తో కూడిన నాణ్యమైన విద్యను అందించాల్సిన పరిస్థితుల నుంచి ప్రభుత్వం విరుద్ధంగా ప్రవర్తిస్తుందని రేగా అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పూర్తిగా వ్యతిరేకి అనటానికి గురుకులాల జరుగుతున్న మరణాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయని రేగా పేర్కొన్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన వారు చదువుకొని విద్యావంతులు అయితే ప్రశ్నించే ధోరణి పెరుగుతుందన్న అక్కసుతో గురుకుల విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు గురుకులాలు అని పేరు చెబితేనే తల్లిదండ్రులకు, పిల్లలకు భయం, ఆందోళన కలిగేలా పరిస్థితులు తీసుకు వస్తున్నారని రేగా దుయ్యబట్టారు.జిల్లాలోని మణుగూరు బిసి గురుకులంలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటన తో ఇప్పటి వరకు తెలంగాణా రాష్ట్రం లో 91 గురుకులాల్లో నిర్వాహకుల పనితీరు ఎంత లోప భూయిష్టం గా ఉన్నాయో సూచిస్తున్నాయన్నారు.అస్వస్థతకు గురైన విద్యార్థినులను కనీసం పరామర్శించేందుకు తీరికలేని విధంగా ఇసుక తొలకలతో బిజీ అయ్యారని రేగా ఆరోపించారు. మణుగూరు బిసి గురుకుల ఘటన పై జిల్లా కలెక్టర్ భాద్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అతి త్వరలో కమిటీలు ఏర్పాటు చేసి గురుకులాల సందర్శన చేసి లోపాలు సరిదిద్దే ప్రయత్నం చేస్తామని రేగా తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు పొశం నర్సింహారావు,కురి నాగేశ్వరరావు, అడపా అప్పారావు ఎడ్ల శ్రీనివాస్, కుంట లక్ష్మణ్,ముద్దంగుల కృష్ణ నుకారపు రమేష్,వట్టం రాంబాబు,పాషా తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల పక్షపాతి పంది నారాయణ

## - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు

**చింతకాని ప్రభాతవార్త మార్చి 10:**

పేదప్రజల హక్కుల కోసం పోరాడిన పంది నారాయణ చిరస్మరణీయుడని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పేర్కొన్నారు మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో మంగళవారం కామ్రేడ్ పంది నారాయణ 38వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రవీంద్రబాబు మాట్లాడుతూ ఆనాటి భూస్వామ్య గుండాల చేతిలో హతమైన అమరజీవి నారాయణ తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టుగా మారి గ్రామంలో కూలి రేట్ల పెంపు కోసం, అనేక భూపోరాటాలు నిర్వహించి జైలు జీవితం గడిపారన్నారు. పేద ప్రజలకు భూపంపిణీ, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పోరాటాలను నిర్వహించిన నారాయణను భూస్వామ్య గూండాలు దారుణంగా హత్యచేసారన్నారు. ఆయన మరణం నాగిలిగొండ



పరిసర గ్రామల్లో ఒక చైతన్యాన్ని తీసుకువచ్చిందన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి చేసే పోరాటాలే నారాయణ కు మనమిచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు నాయకులు పదిమల వెంకటనర్సయ్య, శాఖ కార్యదర్శి చాట్ల రమేష్, బాబు, పంది నాగేశ్వరరావు, శేఖర్, అరికోట్ల భాస్కర్, సుధాకర్, షేక్ హుస్సేన్, ఫిలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకోవాలి..

## - ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు రావాలి...

## - వీడ్కోలు సభలో మాజీ జెడ్పిటిసి వత్సవాయి వెల్లడి

**చింతకాని ప్రభాతవార్త మార్చి 10:**



విద్యార్థులు ఇష్టంతో కష్టపడి నిరంతరం చదువుకోవాలని మాజీ జడ్పిటిసి సభ్యులు వత్సవాయిద్యానికి రాములు విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జానికి రాములు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యనందిస్తున్నారని, ప్రతిభగల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు భోజన సదుపాయం,



పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఐఏఎస్ ,ఐపీఎస్ తదితర ప్రభుత్వ ఉన్నత స్థానాలను అధిరోహించాలని గుర్తు చేశారు. అంతకు ముందు గ్రామ సర్పంచ్ వత్సవాయి పద్మ పాఠశాలకు కుర్చీలు, విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ దంపతులను , ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వత్సవాయి పద్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, మండల విద్యాధికారి రామారావు, ఉపసర్పంచ్ మేకల కల్పన వార్డు సభ్యులు మేకల నాగమణి, బి ఆర్ ఎస్ నాయకులు ప్రసాదరావు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - నెలరోజులపాటు శిబిరాలు

## - చైర్పర్సన్ సుజాత, అసిస్టెంట్ డైరెక్టర్ పండరి బాబు

**మధిర మార్చి10 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ద్వారా నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నిర్మూలన వైద్య శిబిరాలను రైతులు పశువులయజమానులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత అసిస్టెంట్ డైరెక్టర్ డా.పండరి బాబు కోరారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని అంబర్పేట గ్రామంలో పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా అన్ని పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వసహాయంతో ప్రతి ఆరు నెలలకు చేపడుతున్న గాలికుంటు వ్యాధి నివారణ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశుసంపదను సంరక్షి ంచుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు మండలంలో ఈనెల 10వ తారీఖు నుండి ఏప్రిల్ 9వ తారీకు వరకు అన్ని గ్రామాలలో ప్రతి నాలుగు నెలలు నిండిన పశువులకు సిబ్బంది తో టీకాలు వేయించాలని కోరారు. టీకాలు వేయించిన పశువుల ఆధార్ నెంబర్ గుర్తింపు ట్యాగ్ ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని టీకాలు వేయించిన తర్వాత ఫోన్లో ఓటీపీ ద్వారా నమోదు చేయించి సహకరించాలని కోరారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి వైరస్ వలన సోకుతుంది ఈ వ్యాధి వలన మరణశాతం తక్కువ అయినప్పటికీ పశువులలో ఉత్పాదకశక్తి పునరుత్పత్తి శక్తి సామర్థం కుంటుపడుతుంది ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల కంటే సంకరజాతి పశువులలో ఎక్కువగా వస్తుందన్నారు. ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుంది ఈ వ్యాధి లక్షణాలు శరీర ఉష్ణోగ్రత పెరిగి, నీరసించి, నోరు గిట్టల మధ్య బొబ్బలు, ఏర్పడి చితికి పొక్కులు పుండ్లుగా మారి నొప్పి వలన పశువులను మేత నీరు తీసుకోవు నోటి నుండి చొంగ కారుతూ పాల దిగుబడి తగ్గి ఆర్థికంగా నష్టం చేకూరుస్తుందన్నారు. కరైతు తన పశువులకు టీకాలు వేయించాలని కోరారు.. ఈ పశు వైద్య శిబిరం డా. ఉమా కుమారి పశు వైద్య సిబ్బంది లక్ష్మణరావు విఎల్ఓలు శశిరేఖ కొండలరావు కిరణ్ జెవిఓ జనతరాణి విఏయాస్మిన్ సహాయ సిబ్బంది జానీబీ, కరీమాన్, సాయి చంద్రిక, అరుణ్ వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు కృష్ణ, వలరాజు, సురేష్, మురళి, బోసు, గోవిందు, పుల్లారావు అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం అందించాలి...

- టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై దశల వారీగా పోరాటం...
- భోజనం విరామ సమయంలో నిరసన
- నిరసనలో పాల్గొన్న కెజిబీవి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు...

**చింతకాని ప్రభాతవార్త మార్చి 10:**

సమాన పనికి సమాన వేతనం అందించాలని టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారుకస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ,అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సార వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర ఐక్యపాధ్యాయ ఫెడరేషన్ (గిళీగిగినీ) ..ఆధ్వర్యంలో దశలవారీ పోరాటం చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలిపివ్వడం జరిగింది మొదటి దశ పోరాట కార్యక్రమాన్ని మంగళవారం కేజీబీవీ పాఠశాలలో భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించరుకేజీబీవీ , సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తుందని... ..మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని.... సమాన పనికి సమాన వేతనం అందజేయాలని. అందరికీ అర్హులైన హెల్త్ కార్డులు మంజూరు చేసి ఉచిత వైద్య చికిత్సలు అందచేయాలన్నారుగత సంవత్సరం సమ్మె చేసిన 29 రోజులకు సమ్మె కాలం సెటిల్ చేయాలని ఉద్యోగుల జీతాలు సకాలంలో ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు తీర్చాలని ఈ సందర్భంగా చింతకాని మండల కమిటీ అధ్యక్షులు జిడిఎస్ వి రమణ ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో ఊదారపు నాగేశ్వరరావు జి జమలయ్య, ధర్మరాజు.. ఎం శ్రీనివాసరావు పూనాటి వెంకటేశ్వర్లు శశి కుమార్.., సుధాకర్ రావు కేజీబీవీ కాంత కుమారి, ఈశ్వరి అనూష నాగేంద్ర ఆశ కిరణ్ మోనిక కళావతి ,కాంచన, వెంకటరావమ్మ, లిధియా, సుచరిత, స్టాఫ్ పద్మజ బిక్షం తిరపయ్య దస్లీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఖమ్మంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

**మధిర మార్చి 10 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఖమ్మం లో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాదులో ని ప్రజాభవన్ నుండి బయలుదేరి 3:30 గంటలకు ఖమ్మం చేరుకుంటారు. 4 గంటలకు సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి) కి చేరుకుంటారు. అక్కడ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం ఖమ్మం లోని క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. రాత్రికి ఖమ్మంలోనే బస చేయనున్న ఆయన గురువారం ఉదయం 7గంటలకు తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్తారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయ ప్రైవేట్ సెక్రటరీ భాస్కర్ శర్మ మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

# తూటిపల్లి అనంతమ్మకు నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలో స్టేషన్ రావినూతల కు



గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త తూటిపల్లి శ్రీనివాసరావు, వెంకట్రావ్ ల మాతృమూర్తి తూటిపల్లి అనంతమ్మ (62) సోమవారం అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. వారి పార్థిక దేహాన్ని ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో తెదేపా మండల అధ్యక్షులు రావుట్ల, 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ, తెలుగుదేశం నాయకులు గంగూరి రాఘవరావు, తాటి బద్రి, రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య బద్రు, టిఆర్ఎస్ నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు, తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2కే రన్

**మధిర మార్చి 10 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎంరేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా 2కే రన్ ను బుధవారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అరిగల సంపత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉదయం ఆరున్నర గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్పర్సన్ కోనా ధని కుమార్, కౌన్సిలర్లు ముఖ్య భూమిక పోషించనున్నారని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు మేధావులు ఉద్యోగ ఉపాధ్యాయులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.

# డిఎమ్హెచ్ఓ కార్యాలయంలో సమిష్టి భోజనం కార్యక్రమం

**కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త:** శ్రమదానం కార్యక్రమం సందర్భంగా మంగళవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సమిష్టి భోజనం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి సమిష్టిగా భోజనం చేసి ఐక్యతను ప్రదర్శించారు. అనంతరం శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను సిబ్బంది అందరూ కలిసి శుభ్రపరిచారు. కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు కార్యాలయ



సిబ్బంది మధ్య ఐక్యత, సహకారం మరింత బలపడింది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# అన్నదాత సుఖీభవా...

- పొన్నెకంటి... సేవలో ఘనాపాటి...
- అందరి ఆకలి తీరుస్తున్న "సత్యం" సంస్థ...
- కరోనా నుంచి ఇప్పటివరకు నిరంతరాయంగా సేవలు
- అందరి మన్ననలు అందుకుంటున్న సంజీవ రాజు
- కుటుంబ సమేతంగా సేవా కార్యక్రమాలు

కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త:

తాను సంపాదించే ప్రతి రూపాయిలు ఎంతో కొంత నిరుపేదల ఆకలి తీర్చడానికి ఉపయోగించాలనే సదుద్దేశంతో ఒక మంచి నిర్ణయం తీసుకొని నడుంబిగించి... అతడే ఒక సైన్యంలా కదిలాడు... ప్రారంభంలో ఎన్నో ఆటుపోట్లు ఆర్థిక సమస్యలు తాను అనుకున్న సేవా కార్యక్రమాలను విజయవంతంగా ఎలా నిర్వర్తించాలో తెలియని ఒక ఆయోమయం. అయినా



కరోనా విస్తృతంగా ఉన్న సమయంలో కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరోనాతో బాధపడుతున్న రోగులకు ఐసోలేషన్ వార్డు నందు కోడిగుడ్డు,పండ్లు,జావా పంపిణీ చేసిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు,ఉపాధ్యక్షులు పొన్నెకంటి వర్షిత,ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సమత కోశాధికారి పొన్నెకంటి జయ కుమారి

కానీ కుటుంబమంతా ఆయనకు అండగా నిలిచింది. కుటుంబ సభ్యులంతా సేవా గుణాన్ని కలిగి ఉండి పరులకు సాయం చేస్తే కలిగే తృప్తిని వారంతా పొందుతున్నారు. ఒకటి కాదు... రెండు కాదు... సుమారు పదేళ్లుగా నిరుపేదల ఆకలి తీరుస్తూ "అన్నదాత సుఖీభవ" అని అభాగ్యులతో ఆశీర్వచనాలు పొందుకుంటున్నారు. ప్రపంచాన్ని గడగడాలాడించిన కరోనా మహమ్మారి సమయంలో కూడా భయం, బెరుకు, జంకు, తమకు వ్యాధితో ఏదో అవుతుందనే అపోహ కూడా వారిలో లేకుండా నిస్వార్థ సేవను అందించారు. కుటుంబ సభ్యుల ఆదరణకు నోచుకోని ఆ సమయంలో చేతికి గ్లౌజులు, ముక్కుకు మాస్కు ధరించి వారితో ప్రేమగా మాట్లాడి ఆప్యాయతను పంచి వారి ఆకలిని తీర్చారు. అన్నమో రామచంద్ర అని వేడుకునే ప్రతి ఒక్కరిని తృప్తిగా భోజనం చేసేలా ఆ కుటుంబం కదిలింది. తన తండ్రి చూపిన బాటలో పయనించాలని ఉద్దేశంతో ఆయన పేరు మీదనే సత్యం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరితో శభాష్ అనిపించుకుంటున్నారు పొన్నెకంటి సంజీవరాజు...



## - నిస్వార్థ సేవకు నిదర్శనం ఆ కుటుంబం...

అసలు మనిషి అంటే ఏంటి మనిషి విలువ ఎంత నా అనే



కరోనా సమయంలో సత్యం సత్యం సంస్థ ఆధ్వర్యంలో సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ పరిసరాలలో మరియు బస్టాండ్ పరిసరాలలో ఉన్న బీదలకు భిక్షాటన చేయుచున్న వారికి పోలీసు ఉన్నతాధికారులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పొన్నెకంటి సంజీవరాజు జయ కుమారి సమత వర్షిత

వాళ్ళు ఎవరు?.. ఆపదలో ఎవరు తోడుగా ఉంటారు.. అని.. ఆలోచించే రోజులు పోయాయి ప్రతిక్షణం డబ్బు సంపాదన ప్రతి నిమిషం ఏ విధంగా ఉపయోగిస్తే ఎంత లాభం వస్తుందని పరుగులు పెట్టే ఈ సమాజంలో ఒక కుటుంబం మొత్తం నిరుపేదల ఆకలి తీర్చడానికి నడుంబిగించారు. స్వయాన వారే తమ చేతులతో వండి రుచికరమైన భోజనాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. కరోనా సమయంలో అందరూ ఇళ్ళకే పరిమితమైతే పారిశుద్ధ్య కార్మికులు, రోడ్డు పక్కన యాచించేవారు, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు, వేరే ప్రాంతాల వెళ్లి తమ స్వగ్రామానికి చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వారు... ఇలా అభాగ్యులందరినీ చూసి చలించిపోయారు. ఎలాగైనా వారి ఆకలి తీర్చాలని సత్యం సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. కుటుంబంలో అందరూ కలిసి ఒక విందు భోజనం తయారు చేసినట్లు రుచికరమైన భోజనాన్ని తయారు చేస్తూ నామమాత్రంగా కాకుండా హృదయపూర్వకంగా వండి వడ్డించారు.



అప్పటినుండి ఇప్పటివరకు ఆ సేవా కార్యక్రమం మరింత విజయవంతంగా కొనసాగుతోంది. ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైన ప్రస్తుతం అన్ని నిత్యవసరాల ధరలు పెరిగిన కానీ వాటిని లొక్కచేయకుండా




వృద్ధాశ్రమమందు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సత్యం స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముఖ్యఅతిథిగా కూనంనేని సాంబశివరావు..



పొన్నెకంటి సంజీవరాజు

ఎందులోనూ రాజీ పడకుండా వారు ఏ విధంగా అయితే కుటుంబ సమేతంగా కలిసి రుచికరమైన భోజనం తింటారో.. అలాంటి భోజనాన్ని ప్రతి ఒక్కరికి అందిస్తూ అందరి ఆకలిని తీరుస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.

## - కరోనా సమయంలో మరింత సేవ...

కరోనా మహమ్మారి సోకిందంటే చాలు అది ప్రాణాలు తీసుకునేంతవరకు వదిలిపెట్టదు... అని ప్రజలందరూ భయపడుతుంటే... మీకు అండగా మేమున్నామని పొన్నెకంటి కుటుంబం నిరూపించింది. కోవిడ్ వ్యాధితో క్వారంటైన్ సెంటర్లో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు మాస్కు ధరించి వెళ్లి వారితో ప్రేమగా మాట్లాడి వారికి రుచికరమైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. పొన్నకంటి సంజీవరాజుతో పాటు తన పెద్ద కుమార్తె కూడా ఈ సేవా కార్యక్రమాలు మరింత చురుగ్గా పాల్గొంటున్నారు. తండ్రికి తగ్గ తనయురాలిగా ఆయనతో కలిసి ప్రతి కార్యక్రమంలో ముందుంటున్నారు. కరోనా విస్తృతంగా ఉన్న సమయంలో కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరోనాతో బాధపడుతున్న రోగులకు ఐసోలేషన్ వార్డు నందు కోడిగుడ్డు,పండ్లు,జావాను పంపిణి చేసారు. ఈ సేవలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు,ఉపాధ్యక్షులు పొన్నెకంటి వర్షిత,ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సమత కోశాధికారి పొన్నెకంటి జయ కుమారి భాగస్వాములయ్యారు.

## - పదేళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు...

సత్యం స్వచ్ఛంద సంస్థ పేరుతో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు తొలినాళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా కానీ ఆ కుటుంబం అంతా సమిష్టిగా నిలబడింది. ఒక కుటుంబం ఒకరోజు మూడు పూటల తినాలంటే కనీసం 500 వరకు ఖర్చవుతుంది. అలాంటిది రోజుకు సుమారు 100 మంది వరకు అభాగ్యుల ఆకలిని తీరుస్తున్నారంటే చాలా డబ్బు ఖర్చు అయ్యేది. అన్నింటినీ బేరీజు వేసుకుంటూ ప్రతి ఒక్కరి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో తాము మరింత కష్టపడి పని చేయాలని లక్ష్యంతో పొన్నెకంటి సంజీవరాజ్ తో పాటు ఆ కుటుంబ భరోసాగా నిలిచి అందరి ఆకలిని తీరుస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. సేవే లక్ష్యం... సేవే మార్గం... సేవ చేస్తేనే తమకు తృప్తి ఉంటుందనే ఒక గొప్ప ఆలోచనతో ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఆ కుటుంబం నిలుస్తోంది. వైద్య శాఖలో విధులు నిర్వహిస్తున్న పొన్నెకంటి సంజీవరాజు తన జీతంలో ఒక వంతు కుటుంబాన్ని ఖర్చు పెడితే 3వంతులు సమాజ సేవలో వినియోగిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు.

## - పొన్నెకంటి... సేవలో ఘనాపాటి...

పొన్నగంటి సంజీవరాజు తండ్రి సత్యం రెవెన్యూ శాఖలో పని చేస్తూ అందరికీ తనకు తోచిన సాయం చేస్తూ భార్యాభర్తలిద్దరూ అభాగ్యులు ఆకలి తీర్చేవారు. తన తండ్రి నేర్పిన గుణాన్ని పుణికిపుచ్చుకొని తండ్రి మరణానంతరం 2018లో సత్యం స్వచ్ఛంద సంస్థను పొన్నెకంటి సంజీవరాజు స్థాపించారు. తన తండ్రి ఏ విధంగా అయితే చెప్పారో అదేవిధంగా అభాగ్యుల ఆకలి తీర్చడంలో ఎంత కష్టమొచ్చినా భరిస్తూ ముందుకు నడిపిస్తున్నారు సంజీవ రాజు. కరోనా సమయంలో పారిశుద్ధ కార్మికులు, ఆర్టీసీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, కరోనా బాధితులు ఇలా ప్రతి ఒక్కరి ఆకలి తీర్చడానికి సత్యం సంస్థ ముందు నిలిచింది. అదేవిధంగా ప్రస్తుతం ఎవరైనా ఏదైనా సభలు సమావేశాలు నిర్వహించుకున్న ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేసుకున్న సత్యం సంస్థ సహాయము అడిగితే లేదు అని అనకుండా ముందుకొచ్చి తమ వంతు సహాయంగా రుచికరమైన భోజనాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరి మనసు దోచుకుంటున్నారు. ఇటీవల జరిగిన వార్త పత్రిక క్రికెట్ టోర్నమెంట్లో రెండు రోజులపాటు మంచి రుచికరమైన నాణ్యత కలిగిన భోజనాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరి నుండి ప్రశంసలు అందుకున్నారు. స్వయానా జిల్లా అధికారులు సైతం వారి వంట రుచికి ఫిదా అయిపోయి శభాష్ పొన్నకంటి అని కితాబిచ్చారంటే వారు ఎంత నిస్వార్థ సేవ అందిస్తున్నారో చెప్పకనే తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా పొన్నగంటి సంజీవ్ రాజు తో పాటు ఆయన కుటుంబం నిలవాలని ఆకాంక్షిద్దాం.

# ఆద్య హాస్పిటల్‌లో 4.5కేజీల కణితి ఆపరేషన్ సక్సెస్



**ఖమ్మం వైద్య విభాగం,మార్చి10(ప్రభాతవార్త):**

ఖమ్మం జిల్లా కేంద్రం మయూరి సెంటర్ సమీపంలో ఉన్న ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో 4.5కేజీ ల కణితి ఆపరేషన్ విజయవంతం గా తొలగించమని డాక్టర్ నారాగాని రాంప్రసాద్ తెలిపారు. ఖమ్మం నగరానికి చెందిన ఒక భాదితురాలు తీవ్రమైన కడుపు నొప్పితో హాస్పిటల్ కు రాగ వెంటనే సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్ పరీక్షలు నిర్వహించి అండాశయం పక్క 4.5కేజీ ల కణితి ఉన్నదని నిర్ధారించారు. లాప్రోస్కోపిక్ ద్వారా ఆ కణితి ని విజవంతంగా తొలగించారు.ఆపరేషన్ విజవంతం కావడంతో బాధితురాలి కుటుంభ సభ్యులు లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సతీష్ కుమార్,జనరల్ మెడిసిన్ డాక్టర్ నారగాని రాంప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## రేపు ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన



**ఖమ్మం మార్చి 10, ప్రభాతవార్త:** మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటరాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్లకోమ వారోత్సవాలు





**ఖమ్మం వైద్య విభాగం,మార్చి 10(ప్రభాతవార్త):**

గ్లోకోమా అనేది కళ్లకు సంబంధించిన వ్యాధి, కంటి లోపల పీడనం పెరిగి కంటి నరాన్ని చచ్చుబడి పోయేటట్లు చేస్తుందని,తద్వారా నెమ్మదిగా కంటిచూపు తగ్గిపోతుందని, గ్లోకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనపడకపోవచ్చునని కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాములు నాయక్ అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్లాకోమా వారోత్సవాలను ఆసుపత్రి సూపరిడెంటెండెంట్ డాక్టర్.నరేందర్ ప్రారంభిచారు.కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాములు నాయక్ వారు మాట్లాడుతూ.. ప్రాథమిక దశలో గ్లోకోమా లక్షణాలు వివరిస్తూ 40 ఏళ్లకు పై పడిన వ్యక్తులు తరచుగా కంటి అద్దాలు మార్చవలసి రావడం, చుట్టూ రంగుల వలయం కనబడటం తరచుగా తలనొప్పి తో పాటు కంటి ఎరుపు వాంతులు కనుగ్రుడ్డి నొప్పి కలిగి ఉండటం లక్షణాలను వివరించారు.గ్లోకోమా పరీక్షలను ఎక్కువ మోతాదులో మందులు వాడే వారికి,షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులు చేపించుకువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిడెంటెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఆర్ ఎం ఓ డాక్టర్ రాంబాబు, ఆప్తలజిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అన్నం శ్రీనివాసరావు

## - మరణించిన శునకాలకు అంత్యక్రియలు



**ఖమ్మం అర్బన్, మార్చి10(ప్రభాతవార్త):**

అన్నపూర్తా అప్పుడు అన్నం శ్రీనివాసరావు మానవత్వం చాటుకున్నారు. మృతి చెందిన శునకాలకు అన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు నిర్వహించారు.హైదరాబాద్ మల్కాజ్గిరి కట్ట మైసమ్మ గుడి ప్రాంతానికి చెందిన బారువ సుమిత్ 37 సంవత్సరాలు అతని తల్లి ఉమా గత పది సంవత్సరాలుగా వీధి సునకాలకు అన్నం వండుకొని గుడి దగ్గర శునకాలకు ఆకలి తీరుస్తూన్నారు. శునకానికి 14 సంవత్సరాల వయసు అనారోగ్యం పాలు కాగా రెండు ప్రైవేటు పశు వైద్యశాలల్లో సుమారు లక్ష రూపాయలు ఖర్చుపెట్టి చూయించగా ఇంకా తీవ్రమైన అనారోగ్యం ఉండగా ఖమ్మం నగరానికి చెందిన ఎనిమల్ నేచర్ ఆశ్రమం అధ్యక్షురాలు శ్రీమతి మేకల పద్మ గురించి తెలుసుకొని రెండు డిజార్డు ఓల్డ్ ఏజ్ శునకాలను హైదరాబాదు నుండి ఖమ్మం తీసుకొచ్చి శునకాల ఆశ్రమ నిర్వాహకురాలైన మేకల పద్మ కి అప్పగించి వెళ్ళినారు. మేకల పద్మ ఈ శునకాలకు వైద్య సేవలు అందించి ఆకలి తీర్చి గత కొన్ని రోజులుగా సేవలందిస్తూ ఉన్నారు.మంగళవారం హైదరాబాదు నుండి అప్పగించిన బ్రౌని శునకం మృతి చెందగా ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి మేకల పద్మ సమాచారం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ వెంటనే స్పందించి మృతి చెందిన బ్రౌనీ ను మూగజీవుల ఆశ్రమ నిర్వాహకుల సమక్షంలో స్వాధీనం చేసుకొని శునకానికి పసుపు కుంకుమ పూలదండలతో గౌరవించి అంతేక్రియలు చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు మూగజీవుల ఆశ్రమ నిర్వాహకురాలు మేకల పద్మ, తోటి శునకాలు కూడా ఈ అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్నాడం అక్కడి వారు అవాక్కయ్యారు.

# 99వ పట్టణ ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్లో పారిశుధ్య పనులు

## - ఉత్సాహంగా పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు



**గాంధీచౌక్,ఖమ్మం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99వ పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం 48 వ డివిజన్ ప్రాంతంలో కార్పొరేషన్ సిబ్బంది పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలకు నాంది పలికారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ,పారిశుద్ధ్య సిబ్బంది ,పారిశుద్ధ్య వాహనాలు జెసిబి, డోజర్, రోడ్లను శుభ్రపరిచే వాహనాలను ఏర్పాటు చేశారు.ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ప్రత్యేక పర్యవేక్షణతో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా ముందడుగు వేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవింద రామారావు మాట్లాడుతూ ప్రతి కుటుంబ ఆరోగ్యపరంగా పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇస్తారని ఎటువంటి రోగాల బారిన పడకుండా తమ నివాసిత.. ప్రాంతాల చుట్టూ ఉన్న చెత్తా,చెదారాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందిచే పరిశుభ్రంగా ఉండే విధంగా తగు ప్రణాళిక రూపొందించుకుంటారని కానీ పూర్తిస్థాయిలో సిబ్బంది లేక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని. ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంతో కాకుండా వారంలో ప్రతి ఒక్క రోజు ఇటువంటి ప్రణాళిక నిర్వహించి పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యుడు వంగాల వెంకట్ డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్, బాబా,ప్రభాకర్,రమణ, నరసింహ రావు,నాగేశ్వరరావు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు జాబ్ మేళా: జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, మార్చి 10, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం అర్కా రెనాల్ట్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 12న (గురువారం) ఉదయం 10 గంటలకు జిల్లా కోర్టు ప్రక్కన గల అర్కా రెనాల్ట్, ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్కా రెనాల్ట్, ఖమ్మంలో ఫీల్డ్ సేల్స్ కన్సల్టెంట్స్, సేల్స్ టీం లీడర్స్, యూజ్డ్ కార్ ఎవల్యూటర్స్ ఉద్యోగాలకు ఏదేని డిగ్రీ, మెకానికల్ డిప్లొమా, బి.టెక్ మెకానికల్ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని, ఇన్సెంటివ్స్ ఉంటాయని తెలిపారు.

# విద్యుత్ చట్ట సవరణ బిల్లును ప్రతిఘటిస్తాం

## - టీజీపీఈ జేఏసీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:**
కేంద్ర ప్రభుత్వం విద్యుత్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని సిద్ధమవుతున్న నేపథ్యంలో జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపు లో భాగంగా బీటీపీఎస్ లో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ యస్. శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు బి. రవిప్రసాద్ మాట్లాడారు. విద్యుత్ చట్టం సవరణ బిల్లు వల్ల ప్రభుత్వ రంగ లో ఉన్న విద్యుత్ సంస్థలుప్రైవేటుపరమవుతాయని అన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీ జీ పీ ఏ ఈ ఏ ( తెలంగాణ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్) బ్రాంచ్ సెక్రటరీ నరేష్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ మహేష్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సురేష్, కార్మిక సంఘం 1535 అధ్యక్షులు వి.ప్రసాద్, కార్మిక సంఘం 1104 నాయకులు వెంకట్రాం, ఏఐటీయూసీ నాయకులుడి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.







# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన విశ్రాంతి ఉద్యోగులు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:**
మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును విశ్రాంతి ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా తమకు సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు మండల కేంద్రంలో స్థానిక అటవీ క్షేత్ర అధికారి ఉపేందర్ ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి మనుగడ కు మొక్కల పెంపకం ఎంతో ముఖ్యమని, పచ్చని చెట్టు కన్నతల్లితో సమానమని, తల్లి బిడ్డకు జీవం పోస్తే భూమి మీదకు వచ్చిన బిడ్డకు ప్రాణవాయువు ను అందించి చెట్టు కాపాడుతుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు చెట్లను సంరక్షిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ డీ ఆర్ ఓ, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు బీసీ గురుకులంను సందర్శించిన డీఎం అండ్ హెచ్ వో తుకారాం రాథోడ్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:**
మణుగూరులో మంగళవారం జిల్లా వైద్య అధికారి (డీఎం అండ్ హెచ్ వో ) డాక్టర్ తుకారాం రాథోడ్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎంజేపీటీబీసీ (గర్ల్స్) లో అస్వస్థత కు గురైన పిల్లలను మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో పరామర్శించారు. డాక్టర్స్ ను వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం గురుకులం ను సందర్శించి పిల్లలను పరామర్శించారు. పరిసరాలను పరిశీలించారు. పిల్లల తో మాట్లాడుతూ బయట ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవడం, పరిశుభ్రమైన నీటిని తీసుకోవడం, హ్యాండ్ వాష్ చేయడం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

## - మార్మోగుతున్న శ్రీరామ నామస్మరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:**



మొండికుంట గ్రామంలోని శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ మొదటి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా, ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఆలయంలో ఉదయం పూట అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం, చతుస్థానార్చనం, కంకణ ధారణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లో ఒక పండుగ వాతావరణం నెలకొంది. ఆధ్యాత్మికత ఉట్టిపడుతూ, శ్రీరామ నామస్మరణ తో గ్రామం హోరెత్తుతోంది. భక్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వేద పండితులు సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్చి 9 నుండి ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు 12 వ తారీఖు వరకు కొనసాగనున్నాయి. 11 వ తారీఖున సీతారాముల కల్యాణం జరగనున్నట్లు, కళ్యాణ అనంతరం మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ బ్రహ్మోత్సవాల్లో అశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని, భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేశామని సీతారామ చంద్రస్వామి ఆలయ కమిటీ, బ్రహ్మోత్సవాల నిర్వహణ కమిటీ తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లులపై ఎమ్మెల్యే పాయం వినతి పత్రం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి10:**
పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి అశ్వాపురం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎల్ 3 నుండి ఎల్1 పెండింగ్ బిల్లుల సమస్యలపై వినతి పత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొల్లపల్లి నరేష్ కుమార్, యువజన నాయకులు జిమ్మ జంపయ్య. ఈ సందర్భంగా నాయకులు సమస్యను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మొదటి విడతలో అశ్వాపురం మండలానికి 817 ఇండ్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేయగా అందులో భాగంగా ఎల్ 3 నుండి ఎల్ 1 మండలంలోని 46 మంది లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం అవ్వగా పలుమార్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి దృష్టికి తీసుకు వెళ్ళమని, వీటిలో విడతలవారీగా 36 మంది లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరిగిందని, మిగిలిన 10 మంది ఇండ్ల లబ్ధిదారులకు పెండింగ్లో ఉండడం వల్ల నేడు క్యాంప్ కార్యాలయంలో 10 మంది బిల్లులు చెల్లించే విధంగా ఎమ్మెల్యే కి సమస్యను విన్నవించి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఇట్టి విషయంపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో, హౌసింగ్ ఎండి గౌతమ్ తో మరియు సంబంధిత అధికారులతో మాట్లాడానని త్వరలోనే వారికి కూడా బిల్లు చెల్లింపులు జరుగుతాయని ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారన్నారు.



# అమెర్ధ గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10:** అమెర్ధ గ్రామ పంచాయతీ లో



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కోర్సా కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ నగర్ గ్రామంలో రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి వీధులను శుభ్రపరిచారు. పాలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ మేకల అంజిబాబు పంచాయతీ కార్యదర్శి సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో ఓరుగంటి భేటీ

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 10,:**



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో మణుగూరు లో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు మండలంలో పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించి వినతి పత్రం అందజేశారు. మండలంలో, పినపాక నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులపై ఎమ్మెల్యే పాయం తో ఓరుగంటి భిక్షమయ్య సుదీర్ఘంగా చర్చించారు.

# రైతుల సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- 24 గంటల నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలి**

**- రైతులకు సకాలంలో యూరియా అందజేయాలి**

గుండాల మార్చి 10 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో మంగళవారం రైతు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివాసి సంక్షేమ పరిషత్, సిపిఐ ఎంఎల్ (న్యూడేమాక్రసి) ఏవివిస్పి, సిపిఎం, బిఆర్ఎస్, మాస్ లైన్ ప్రజాపంద, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో, బాటన్న స్తూపం నుంచి రైతుల చే భారీ ర్యాలీ గా బయలుదేరి ప్రధాన రహదారి గుండా తాహసిల్దార్ కార్యాలయం చేరుకొని తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర అధ్యక్షతన నిర్వహించగా. గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ, గుండాల మండలంలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్న వ్యవసాయ బోర్లకు త్రీపేస్ కరెంట్ 24 గంటలు ప్రభుత్వం అందజేస్తున్నారు కానీ, సమయంలో సరైన విద్యుత్ అందక లో వోల్టేజ్ సమస్య వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు, విద్యుత్ మోటర్లు, నివాస గృహల్లో ఫ్యాన్లు, కూలర్లు, కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు వేసిన పంటలకు యూరియా అందుబాటులో లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రైతుకు సరిపడా



యురియాను సరఫరా చేయాలని యూరియా వాడకంపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించి పలు సలహాలు సూచనలు అందజేయాలని అన్నారు. రోజు ఉదయం నుండి రాత్రి సమయం వరకు విద్యుత్ సరఫరా లో 30 నుంచి 40 సార్లు అంతరాయం ఏర్పడటంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని దానికి అనుగుణంగా మండలంలో సబ్స్టేషన్లో నిర్మాణం చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, ప్రజాపంథ మండల అధ్యక్షులు మంగయ్య, ముత్తాపురం సర్పంచ్ కల్తీ రాధా, మామ కన్ను సర్పంచ్ కల్తి రజిత, సిపిఎం మండల కార్యదర్శి తోలేం గోపి, రేపాకు శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు పూణెం రమణబాబు, సుధాకర్, రాజేష్, రామనాథం, గడ్డం లాలయ్య, ఊకె బాబు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# బోడు హైస్కూల్ విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

టేకులపల్లి మార్చి 10 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం బోడు హై స్కూల్ పదవ తరగతి పరీక్ష రాసేందుకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు బిజెపి నాయకులు బోడా పునియా నాయక్, యువమోర్చా అధ్యక్షులు వినోద్ కుమార్ ప్యాడ్స్ పెన్నులు స్కేల్ పెన్సిల్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి పరీక్ష రాసి స్కూల్ కి తల్లిదండ్రులకి మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో గ్రావిటీ స్కూల్ ప్రిన్సిపల్



బ్రహ్మచారి, నవీన్, రాందాస్ నాయక్ బోర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు

టేకులపల్లి మార్చి 10 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎంపీడీవో మల్లీశ్వరి, ఎంఈఓ జగన్ పి ఎం హెచ్ బాలుర హాస్టల్లో



పరిశీలించారు పాఠశాలలలో విద్యార్థులు అందిస్తున్న భోజనాన్ని నాణ్యత పరిశుభ్రత మెనూ విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సందర్శించినట్టు అధికారులు తెలిపారు



విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో భోజనాలలో నాణ్యత పరిశుభ్రత మెను పాటించాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పలు సూచనలు చేశారు.

# లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం గర్జించాలి: ఐఎఫ్టీయూ

**- 16న కలెక్టరేట్, 23న సెంట్రల్ లేబర్ ఆఫీస్ వద్ద ధర్నా.. గోడపత్రిక ఆవిష్కరణ**

ఇల్లందుఅర్బన్, మార్చి 10, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లందులోని సంఘ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం ఈ కోడ్లను తెచ్చిందని విమర్శించారు. ఏప్రిల్ 1 నుండి వీటిని అమలు చేయబోమని రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కోడ్ల వల్ల కార్మికులకు పని భద్రత ఉండదని, 12 నుండి 14 గంటల పనివేళలతో కట్టు బానిసలుగా మారుస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళా కార్మికులను అర్ధరాత్రి వేళల్లో పని చేయమనడం వారి భద్రతకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ల సంపద పెంచడమే లక్ష్యంగా సాగుతున్న ఈ కుట్రను అడ్డుకోవడానికి కార్మికులు సమరశీలంగా పోరాడాలని కోరారు. ఈ నెల 16న జిల్లా కలెక్టరేట్ వద్ద, 23న సెంట్రల్ లేబర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి ఎండీ రాసుద్దీన్, నాయకులు రావూరి ఉపేందర్ రావు, మోహన్ రావు, శ్రీనివాస్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపు

**ఇల్లందు, మార్చి 10, ప్రభాతవార్త:** ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇల్లందు పరిసర ప్రాంత పేద, గిరిజన విద్యార్థులకు ఉపయోగపడే ఆదిత్య మెడికల్ ఉచిత అకాడమీ బ్రోచర్ ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. పేద, గిరిజన విద్యార్థులు నిట్, ఐఐటి, జెఈఈ మెయిన్స్ ఉచిత కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8074441525 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడుగు సాంబమూర్తి పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి జమాల్ తోట నరికివేత...

**- ప్రేక్ష పాత్ర వహిస్తున్న కేఓసి యాజమాన్యం అనే కథనంపై స్పందించిన సింగరేణి అధికారులు**

**- సింగరేణి నష్టానికి బాధ్యులెవరు..?**

**- కలప దొరికింది. దొంగలను పట్టుకోరా ..?**

టేకులపల్లి మార్చి 10 ప్రభాతవార్త :



సింగరేణి జమాల్ నరికివేత. ప్రేక్షక పాత్ర వహిస్తున్న కే ఓ సి యాజమాన్యం అనే కథనంపై జిఎం విసం కృష్ణయ్య, సింగరేణి అధికారులు ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ, కే ఓ సి పర్యావరణ అధికారి మంగళవారం ఆకస్మిక తనిఖీ కి వెళ్లడంతో.. కలప స్మగ్లర్ అక్కడ నుండి పరారయ్యారు, జమాల్ తోటలో ఆకస్మికంగా తనిఖీ చేయగా 30 టన్నుల జమాయిల్ కర్ర నరికి వేసినట్లు అధికారులు గుర్తించారు. అధికారులను చూసి దొంగలు పరారు అయినట్లు అధికారులు తెలిపారు. ఆ జమాల్ కర్రల వద్ద 8 పీఎం క్వార్టర్ బాటిల్, గొడ్డలి, 20 లీటర్ల వాటర్ క్యాన్ బస్తాలో కటింగ్ ఉపయోగించే సామాన్లు దొరికినట్లు సమాచారం, జమాల్ తోటలో రోజువారి 30 నుంచి 50 టన్నుల నరికివేత జరుగుతుంటే సింగరేణి అధికారులు నిరక్ష్యంగా ఉండడంవల్ల దాదాపు 30 నుంచి 40 లక్షల వరకు నష్టం వాటిల్లోచాని పలువురు కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు. కే ఓ సి మైన్ లో ఏదో ఒక నష్టం సింగరేణి అధికారుల వల్ల జరుగుతూ ఉంది అయినా గాని ఉన్నత అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నిస్తున్నారు. దొంగల్ని పట్టుకోమంటే దేనికి పనికిరాని సామాన్లు పట్టుకుంటారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై భాజాప్తుగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కార్మిక వర్గాల తరపునుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**- పర్యావరణ అధికారి ఏం చేస్తున్నట్లు..**

కోయగూడెం ఓసి పర్యావరణ అధికారి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నట్లుగా జరుగుతున్న తాజా పరిణామాలు తేట తెల్లం చేస్తున్నాయి. చెట్లు పెంచడంతో పాటుగా నాటిన చెట్లను పరిరక్షించాల్సిన బాధ్యతను కోయగూడెం ఓసి పర్యావరణాధికారి గాలికి వదిలేసి సంబంధం లేని వ్యవహారాలలో తల దూర్చుతున్నట్లు వినికిడి.

# రెక్కల రామక్క అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఇల్లందు, మార్చి 10, ప్రభాతవార్త:



ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు గ్రామంలో ప్రత్యేక ప్రసిద్ధిగాంచిన రెక్కల రామక్క అమ్మవారిని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోరం సురేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలమేళాలో సత్తాచాటిన పేట విద్యార్థులు

*అశ్వారావుపేట రూరల్, మార్చి 10 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జిల్లాస్థాయిలో మంగళవారం జరిగిన ఎఫ్ఎలఎన్ బాలమేళాలో




తమ సత్తా చాటారు. హైస్కూల్ స్థాయిలో జరిగిన పోటీలలో కథా విభాగంలో 7వ తరగతి చదువుతున్న రామసత్యసాయి, నృత్య విభాగంలో 8వ తరగతి చదువుతున్న చిన్నంశెట్టి హరిణి లు ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ పోటీలో 23 మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిద్దరిని జిల్లా విద్యాశాఖ అధికారిణి బి నాగలక్ష్మి ్మ ప్రశంసాపత్రము జ్ఞాపికలను అందించి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని అన్నారు. తమ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభను కనబర్చినందుకు ప్రధానోపాధ్యాయురాలు హరిత, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గం గొల్లగూడెం పాఠశాలలో మైండ్ స్పార్క్ కార్యక్రమం

*దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మైండ్ స్పార్క్ (మైండ్ స్పార్క్) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు గణితాన్ని సాంకేతిక విద్య



ద్వారా సులభంగా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు 5 ల్యాప్‌టాప్‌లను అందించి సహకరిస్తున్న మేనేజర్ వికాస్ ఓమర్, అసోసియేట్ మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్ట్ లీడ్ మల్లికార్జున్, కోఆర్డినేటర్ ఉమా మహేష్, భీమ్, బన్సీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిటి ఉపాధ్యాయురాలు భావన, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి నామినేషన్

*దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:*

దమ్మపేట సివిల్, ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది గొంది మురళీ మోహన్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. దమ్మపేట కోర్టు లో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనను గెలిపిస్తే న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు రావటానికి కృషి చేస్తానని, న్యాయవాదుల సమస్యలపట్ల, బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని శ్రీనివాసరావు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, తామా బాలరాజు, దర్గా వలి, అరుణ కుమారి, సంజయ్, గోళ్ళ భవానీ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేటలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

*దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:*

ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం దమ్మపేట పంచాయతీ పాలకవర్గ సభ్యులు చెత్త గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తేజరాణి పాల్గొని చెత్తను



ఊడ్చి శుభ్రం చేశారు. మర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రక్కన గల పంచాయతీ స్థలం, పశువుల ఆసుపత్రి, వాసవి క్లబ్ ప్రక్కన గల ప్రదేశాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిన పాలక వర్గం సభ్యులు పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా చెత్త తొలగింపు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల క్లీనింగ్, ఇంటింటికీ తడి/పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, రూప రాంబాబు, చాట్ల శ్రీను, ఉయ్యాల లక్ష్మీ ్మనారాయణ, సిబ్బంది విజయ్, సింగ్, గణేష్, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### యునిఫైడ్ కౌన్సిల్ అంతర్జాతీయ మాథ్స్ ఒలంపియాడ్‌లో

### దమ్మపేట బోటనీ బాలజీ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

*దమ్మపేట, మార్చి 10 ప్రభాతవార్త:*

యునిఫైడ్ కౌన్సిల్ అంతర్జాతీయ మాథ్స్ ఒలంపియాడ్‌లో స్థానిక బోటనీ బాలాజీ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం స ష్టించారు. మంగళవారం వెలువడిన అంతర్జాతీయ మాథ్స్ ఒలంపియాడ్ ఫలితాలలో టి ఉదయ్ రాఘవ రాష్ట్ర స్థాయిలో 64వ జాతీయ స్థాయిలో 434



ర్యాంక్, ఆర్ చర్వాన్ రాష్ట్రస్థాయి 109వ ర్యాంక్ జాతీయ స్థాయిలో 969వ ర్యాంక్, పి లోహిత్ రాష్ట్ర స్థాయిలో 117, జాతీయ స్థాయిలో 925వ ర్యాంక్, ఎస్ సాయి సుదీక్ష రాష్ట్రస్థాయి 137వ ర్యాంక్, జాతీయ స్థాయిలో 818వ ర్యాంక్, ఎ జ్యోతి రాష్ట్ర స్థాయిలో 279వ ర్యాంక్ సాధించారు. వీరితో పాటు 350లోపు 8 మంది విద్యార్థులు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు 23, జాతీయ స్థాయిలో 103 మంది విద్యార్థులు ర్యాంక్‌లు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ ద్వారా ఈ విజయాలను సాధించగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నర్సన్, ప్రిన్సిపాల్ అనంతరావు, సుధాకర్, నాజియ, సుల్తానా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం పంచాయతీలో 99 రోజుల ప్రణాళిక

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 10 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం పంచాయతీలోని 4వ వార్డులో డ్రైనేజీ సమస్యను గుర్తించిన సర్పంచ్ మడకం కుమారి పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. మురిగి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు!! సభ్యులు మడకం ఆంధ్రియ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## పెరిగిన గ్యాస్ ధరలపై సిఐటియు నిరసన

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఖాళీ గ్యాస్ బండలు, కట్టెల పొయ్యితో మండల కేంద్రంలోని దమ్మపేట ప్రధాన కుడలిలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, సిఐటియు



మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసన చేపట్టామని వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. మిత్ర దేశాలైన ఇరాన్, రష్యా వెనిజుల దేశాలను కాదని ట్రంప్ తో స్నేహం చేయడం ఫలితంగా యుద్ధభారాలు అన్ని వర్గాలపై మోడీ ప్రభుత్వం భారం మోపుతుందన్నారు. యుద్ధం నేపథ్యంలో ఆర్మూర్ జల సంధిని ఇరాన్ దేశం మూసివేసిన మన దేశానికి నెలకు సరిపడా గ్యాస్, చమురు నిల్వలు ఉన్నాయని చెప్పి ఇప్పుడు దొంగ చాటుగా గ్యాస్ రేట్లు పెంచడం అన్యాయమన్నారు. గ్యాస్ ధరల పెరిగిన ప్రజల ఆదాయాలు పెరగలేదని పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు ఆదినారాయణ, రామకృష్ణ, కోర్రాజులు, విజయలక్ష్మి ్మ, యుగంధర్, ప్రసాద్, మల్లేశ్వరి, భవాని, నాగేశ్వరరావు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం ఎమ్మెల్యే జారె

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*

సావిత్రి భాయ్ పూలే స్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. సావిత్రి భాయ్ పూలే వర్ధంతిని గండుగులపల్లి ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే భారత దేశంలో మహిళల విద్యకు పునాది వేసిన మహనీయురాలని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాలికల విద్య కోసం తొలి పాఠశాల స్థాపించి సమాజంలో అణగారిన వర్గాలకు విద్య వెలుగులను పంచారని తెలిపారు. మహిళలు చదువుకుని సమాజంలో గౌరవంగా జీవించాలనే లక్ష ్యంతో ఆమె జీవితాంతం కృషి చేశారన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆమె చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళల సాధికారత విద్యాభివృద్ధి కోసం ఆమె చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రం వద్ద పారిశుధ్య పనులు

### ప్రజల భాగస్వామ్యంతోనే కార్యచరణ పనులుగ్రామ సర్పంచ్

*కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త*

గ్రామాల్లో వీధులు పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు భాగస్వాములు కావాలని రేగుల గూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి అన్నారు. మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రొట్టె మాకు రేపు గ్రామన ప్రజా



పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఈసం రవికుమార్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడి కేంద్రం పరిసరాలను చెత్తాచెదారం తొలగించి పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజల కు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పాలకవర్గ సమావేశంలో పార్డుల వారీగా సమస్యలను గుర్తించి దసలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు ఇంట్లో నీరు రహదారిపైకి రాకుండా తప్పనిసరిగా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ పరికరాలు రహదారి మార్గాలపై ఉంచకూడదని ప్రమాదాలు జరిగితే సంబంధిత యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఇరప నరసింహారావు సైదులు అంగన్వాడి టీచర్ కుమారి గ్రామపంచాయతీ సిబ్బంది బ్రహ్మం అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

### కంపోస్టర్ ఎరువుని తయారు చేయాలి

### విద్యార్థులకు ఉపాధ్యాయులకు సూచన.

### సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు

*వైరా రూరల్ మార్చి 10 ప్రభాతవార్త*

వైరా కేజీ సిరిపురం గ్రామంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష ్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విధితమే. సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు పాఠశాల హెచ్ఎం మరియు సెక్రెటరీ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో చెత్తను తొలగించి, పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు. అనంతరం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ. విద్యార్థులకు ఉపాధ్యాయులకు సేకరించిన చెత్తను స్వయంగా కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి అంటూ కంపోస్ట్ ఎరువు ఎలా తయారు చేయాలి అని విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఆవరణలో కంపోస్ట్ ఎరువు తయారీకి కావాల్సిన గుంతను తీసి వాటర్ క్యూరింగ్ ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలందరూ శ్రమదానం చేయడం వల్ల ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని అన్నారు. చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరకుండాఉంటాయని, పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిసరాల శుభ్రత పై అవగాహన కల్పించారు.



## కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

### నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన.

### సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం !

### టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు.

*ఏన్కూరు,మార్చి10, ప్రభాతవార్త :*

మండల విద్యాశాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న కేజీబీవీ..యుఆర్ఎస్ బోధన..బోధ నేతల సిబ్బంది.. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై పోరాటం ఉధృతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్.నా గేశ్వరరావు పిలుపు నిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా..దశలవారి పోరాట కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష..ప్రధాన కార్యద ర్శులు బి.రామ్ చంద్..యం.పుల్లయ్య ఆధ్వర్యంలో



మధ్యాహ్న భోజన విరా మ సమయంలో మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల విద్యా వనరు ల భవన కేంద్రం యందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీ ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ..కేజీబీవీ..యుఆర్ఎస్ లో పనిచేసే ఉపాధ్యాయుల.. సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు దీర్ఘకాలంగా (రెండు దశాబ్దాలుగా) అపరిష్కృతంగా ఉన్నాయని..సమ్మె విరమణ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీలో ప ది..ఇంటర్మీడియట్ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల వేతనాలు.. మాత్రం అతి తక్కువగా ఉండటంతో తీవ్ర మనోవేదన గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు బేసిక్ పే అమలు.. ఉద్యోగ..ఆరోగ్య భద్రత కల్పించాలని..ఎస్ ఓలను ప్రిన్సిపాల్స్ గా.. పీజీ సిఆర్ టిలను జెఎల్ లుగా..ఇతరులను ఎస్ ఏలుగా పరిగణించి మూల వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ దశల వారి పోరాటంలో భాగంగా ఈనెల 16న జిల్లా కేంద్రాల్లో పోరాట కార్యక్రమం నిర్వహిస్తామని..20న ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వ హిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి.లక్ష్మ,గిరి, శివాజీ,స్వరూప,తులసి,కవిత,అపర్ణ,స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## పురోహితులకు ఇందుర్తిచే పంచాంగాల బహుకరణ

*కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త*

కారేపల్లి,కామేపల్లి,గార్ల , రఘునాథపాలెం మండలాల పురోహితులకు సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి పంచాంగాలను బహుకరించారుకారేపల్లి శివాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర అర్చక పురోహిత సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస్ శర్మ కు సురేందర్ రెడ్డి ఈ పంచాంగాలను అందించారు. ఈ సందర్భంగా కొత్తలంక కైలాష్ శర్మ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పురోహితులకు సురేందర్ రెడ్డి పం ఏం లేదు చాంగాలను బహుకరించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం ఉపాధ్యక్షులు వెలవలపల్లి వెంకట సురేష్ శర్మ, కోశాధికారి కొండపల్లి శ్రీనివాస్ వర్మ ,తుంగతుర్తి రామకృష్ణ శర్మ, రామరాజు ఉదయ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.






## మెడికల్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ ను సన్మానించిన ఎమ్మెల్యే

*వైరా టౌన్ మార్చి 10 (ప్రభాతవార్త)*

ఖమ్మం జిల్లా మెడికల్ మరియు హెల్త్ చైర్మన్ గా నియమితులైన లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ ను మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్



అధ్యక్షులు నూతి సత్యనారాయణ,మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ లతో కలిసి సన్మానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వృత్తి రీత్యా వైద్యులు, సేవా దృక్పథం తో ముందుకు సాగుతున్న డాక్టర్ కాపా మురళీ కృష్ణ ను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మెడికల్ !! హెల్త్ శాఖ చైర్మన్ గా నియమించటం అభినందనీయం అన్నారు. తన పదవీ కాలంలో వైద్య రంగానికి పరిపూర్ణమైన సేవలు అందుతాయనే నమ్మకము ఉన్నదని అన్నారు. డి సీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ వైరా పట్టణ నివాసి డాక్టర్ కాపా మురళీ కృష్ణ జిల్లాలో ప్రధానమైన శాఖకు చైర్మన్ గా నియమితులు కావటం వైరా కు గర్వకారణం అన్నారు. కార్యక్రమం లో స్నానాల లక్ష్మీ ్మపురం వైస్ ప్రెసిడెంట్ మల్లు రామకృష్ణ, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కండి

### పది ఫలితాల్లో అన్నారుగూడెం జిల్లాలో ఆదర్శంగా ఉండాలి

### ఎంపిడిఓ శ్రీధర్‌రాజు

*తల్లాడ, మార్చి 10, ప్రభాతవార్త*

పదో తరగతి ఫలితాలను విద్యార్థులు గీటురాయిగా భావించి, ఫలితాల్లో జిల్లాలోనే అన్నారుగూడెం పాఠశాలను అగ్రగామిగా నిలిచేలా విద్యార్థులు కష్టపడి రాయాలని తల్లాడ ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు కోరారు. మండల పరిధిలోని అన్నారుగూడెంలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం హెచ్ఎం ఎన్. దామోదర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని సందర్భాల్లో గురు శిష్యుల బంధాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో అన్నారుగూడెం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం, క్రీడల్లో గెలిచిన విజేతలకు బహుమతులందజేయడం మంచి పరిణామం అన్నారు. ప్రతి విద్యార్థి కూడా తాను చదివిన పాఠశాలకు గుర్తింపు తెచ్చేలా విద్యార్థులు ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివితే ఫలితాలు వాటంతటా అవే వస్తాయని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది పేద విద్యార్థులే చదువుకుంటారని వారు తల్లిదండ్రులను కూడా దృష్టిలో ఉంచుకుని కష్టపడి చదివితేనే ప్రయోజకులు అవుతారని, ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణ, విద్యానేర్పాల్సిన పరిస్థితి ఆసన్నమైందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిజారాణి, శ్రీదేవి నాగ మురళీకృష్ణ, లాల్ సయ్యద్, శారదా దేవి, గోపాలరావు పాల్గొన్నారు.



## ప్రతి పథకం గంగారం నుంచి ప్రారంభం..

**- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్..**

**సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త :**

పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 13 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న వార్షిక పరీక్షల్లో పరీక్షలు వ్రాయుటకు గాను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లను ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అందజేశారు. మండల పరిధిలోని గంగారం జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అందించిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు కిడ్స్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు విద్యార్థిని మంగళవారం విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దాదాపు పాతిక సంవత్సరాల నుంచి ఆశ స్వచ్ఛంద సంస్థ నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఇటీవల గంగారం హైస్కూల్లో చదువుతున్న విద్యార్థినిలకు 60 సైకిళ్లు ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఏ పథకం అయినా



సరే ముందుగా మండలంలో గంగారం గ్రామం నుంచి అయ పథకాలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద ప్రారంభిస్తుంటారని అందుకే విద్యార్థులు సైతం మంచిగా చదివి పదిలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని చైర్మన్ దోమ ఆనందబాబు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరరావు , హెడ్మాస్టర్ జయరాజు ,సర్పంచ్ కాకర్ల రేవతి , ఉప సర్పంచ్ బెజవాడ రాధ, వార్డ్ నెంబర్ కావేటి అప్పారావు, స్థానికులు కోలాగట్ల చెన్నకేశవరావు,శ్రీనివాస్ రావు ,కోటమర్తి జవహర్ లాల్,రాచమల్ల నాగేంద్ర,మద్దిశెట్టి శ్రీనివాసరావు,పఠాన్ భాషా, పొదిలి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## వేంసూరులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు...

**- పనులు పరిశీలించిన ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకుప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణ లో భాగంగా వేంసూర్ సర్పంచ్ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పరిశీలించారు.సత్తుపల్లి నియోజకవర్గం లో 99 రోజులు ప్రణాళిక పనులు యుద్ధ ప్రాతిపథకన బాధ్యత గా నిర్వర్తిస్తున్నసత్తుపల్లి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభినందిస్తూ శభాష్ సర్పంచ్ లు అనివారినికొనిఆడారు.ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్,వేంసూరు సర్పంచ్ ఫకృద్దీన్, ఉపసర్పంచ్ ఈడ ఏడుకొండలు, వార్డ్ నెంబర్స్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు..

**- మర్లపాడులో పశువులకు వ్యాధి నిరోధకటికాలు...**

మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఈనెల పది నుంచి ఏప్రిల్ 9వ తారీఖు వరకు పశువులకు ఉచిత



గాలికుంటు వ్యాధి నిరోధకటేకాలు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు. మర్లపాడు పశువుల హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ పశువులకు వచ్చే గాలి కుంటూ వ్యాధి నివారించడానికి నిరోధక టీకాలను ఇంటింటికి వెటర్నరీ డాక్టర్ వెళ్లి ఈకార్యక్రమాన్ని చేపడతారని రైతులు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే గేదెలకు మగ దూడలు పుట్టే విధంగా ఇంజక్షన్స్ అందుబాటులో ఉన్నాయని డాక్టర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కవిత, డాక్టర్ పురేందర్, మర్లపాడు వి ఏ ఎస్, డాక్టర్ రాజశేఖర్, కందుకూరు వీఎఎస్ డాక్టర్ సోఫియా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్, మర్లపాడు సర్పంచ్ ఆంధ్రయ, కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి,వెల్దిజగన్మోహన్రావు, రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కౌన్సిలర్‌లకు సన్మానం..

**- బీసీల ఐక్యమత్యం కోసం పనిచేయాలి...**

**- బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్..**

**సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి గెలుపొందిన బిసి కౌన్సిలర్లను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వెంసూర్ రోడ్ లో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గసంఘకార్యాలయంలో మంగళవారం బీసీ కౌన్సిలర్లను సమావేశపరిచి శ్రీనివాస్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నారాయణ వరపు శ్రీనివాస్ మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 వార్డులకు గాను 12 వార్డులు బీసీ సభ్యులు ఉన్నారని సభలో బీసీ సభ్యులే ఎక్కువ ఉన్నందున బీసీల అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కౌన్సిలర్లను కోరారు. పార్టీలు వేరైనా బీసీల రాజ్యాధికార కోసం ఐక్య ఉద్యమాల కు శ్రీకారం చుట్టాలని శ్రీనివాస్ కౌన్సిలర్లకు పిలుపునిచ్చారు. సమాజంలో బీసీలు అత్యధిక శాతం జనాభా ఉన్నారని గెలిచిన ప్రతి బీసీ ప్రజా ప్రతినిధి బీసీల అభ్యున్నత కోసం



కృషిచేసి పదవికి వన్నె తేవాలని నారాయణవరపు శ్రీనివాస్ కౌన్సిలర్లను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చెర్మన్ రెహానా బేగం కమల్ పాషా,తో పాటుగా కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ నాగభూష్ణణ, తోట సుజలారాణి, ఉప్పు నాగమణి, నసీమా షరీప్, దూదిపాల రాంబాబు, మోలాలి, బెల్లంకొండ రాము, హకీమ్, మిర్జా భాష, బండారు ఈశ్వర్ శరత్ చంద్ర, పరస మానస రాము, లకు ఘనంగా నారాయణవరపు శ్రీనివాస్ శాలువాల తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దూస్సా వెంకటేశ్వర్లు , రజక సంఘం రాష్ట్ర నాయకులు తెలగారపు అప్పారావు,రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం,పయళ్ళ సాయి శ్రీనివాస్,కోమటి తిరుమల రావు,కందుకూరి మరేశ్వరరావు,గౌతమ్ పామర్తి నాగేశ్వరరావు గౌడ్, వెంకటాచారిలతో పాటుగా వివిధ సంఘాల నాయకులు,యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయినపల్లి ఉమారాణి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త:**



సత్తుపల్లిపట్టణంలోని సిద్ధారం రోడ్డు లో నివాసముంటున్న బోయినపల్లి రవి కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేసిపదవి విరమణ పొందిన వారి సతీమణి ఉమారాణి అనారోగ్యంతో మంగళవారంసాయంత్రం మృతిచెందినారు. ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు



ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. మనిషి పుట్టుక,మరణం సహజ మనీ మనమే ధైర్యంగా ఉండాలని వారి పిల్లలకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్స్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, తోట సుజలా రాణి, కుటుంబ సభ్యులు ఉన్నారు.




## కుమ్మర సామాజిక వర్గం నుండి స్థానిక సంస్థల్లో ఎన్నికైనవారికి అభినందన సన్మాన కార్యక్రమం...

**- కమిటీ చైర్మన్ ప్రభాకర్...**



**సత్తుపల్లి మార్చి 10 ప్రభాతవార్త:**

తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉత్తర తెలంగాణ స్థాయిలో కుమ్మర సామాజిక వర్గం నుండి ఎన్నికైన స్థానిక సంస్థలు గ్రామపంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ లలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు పంచాయతీ వార్డు సభ్యులకు, ఉపసర్పంచులకు ,సర్పంచులకు కౌన్సిలర్స్ కార్పొరేటర్స్ కు అభినందన సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేయాలని నిర్ణయించనైనదనీ తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ కోశాధికారి, అవార్డ్స్ కమిటీ చైర్మెన్ నమిలకొండ ప్రభాకర్ మంగళవారం పత్రికలకు తెలిపారు.ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉన్నకుల బాంధవులు కుమ్మర ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంనకు ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పేర్లు వివరాలను సేకరించి అందరూ మాతో సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేయడమైనది . గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలిచిన మన కుమ్మర కులస్తులు వార్డు మెంబర్లుగా, ఉపసర్పంచులుగా సర్పంచ్ లుగా, పురపాలికల్లోకౌన్సిలర్ కార్పొరేటర్స్, గాగెలుపొందిన వారి పేరు.వారి హోదా,వార్డు సభ్యులు ఉపసర్పంచ్/సర్పంచ్, కౌన్సిలర్, కార్పొరేటర్,గ్రామం పేరు/మున్సిపల్ ,కార్పోరేషన్ ,మొబైల్ నెంబర్ఈ వివరాలు అవార్డ్ కమిటీ చైర్మన్ నమిలకొండ ప్రభాకర్ వాట్సాప్ నంబర్ 9866691071 కుపంపగలరు.

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా



సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుక కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి , కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ చౌదరి, సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు దోసపాటి సంధ్య రాణి, ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఎమ్ ఈవో నివేదిత, సీడీపీఓ, మహిళా ప్రభుత్వ ఉద్యోగులు, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జీవితంను ఆదర్శంగా తీసుకోవాలి

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితంను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నేలకొండపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. మంగళవారం చెరువుమాధారం గ్రామం నందు సామాజిక సేవకురాలు, సంఘ సంస్కర్త



సావిత్రిబాయి పూలే వర్ధంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రిబాయి పూలే చిత్ర పటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే దేశం గర్వించదగ్గ మహిళగా నిలిచారని చెప్పారు. అంటరానితనం, బాల్య వివాహాలను ఆరికట్టటంలో ఆమే చేసిన పోరాటంను గుర్తు చేశారు. బాలికల విద్య. మహిళా సాధికారిత కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి ప్రశంసనీయం అన్నారు. నేటి తరం మహిళలకు సావిత్రిబాయి పూలే స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా నాగసాయి, కొదమగుండ్ల స్వామిదాసు, గెల్లా గిరి, గెల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన గ్యాస్ ధరలు నిరసిస్తూ రోడ్డు పై కట్టెల పొయ్యి పై వంటలు చేసిన మహిళలు

*నేలకొండపల్లి మార్చి 10 ప్రభాతవార్త:*

పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలు మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య నగర్ నందు రోడ్డు పై కట్టెల పొయ్యి పై వంటలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే



తగ్గించాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకురాలు మారిశెట్టి విజయదుర్గ, సిపిఐ నాయకులు బడుగు మాధవరావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, ఎచ్చెర్ల గౌరి శంకర్, మహిళా నాయకులు బడుగు రాజేశ్వరి, ఈడేబోయిన వెంకటరమణ, ఊటుకూరి విజయ, కట్టేకోల ఉషా, మందాటి సింధు, భూక్య భారతి, ఎచ్చెర్ల శారధ, అంబటి సుప్రియ, గుగులోతు రోజా, ముత్తవరపు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడించారు.198489 సంవత్సరం వరకు నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం జరిగింది. సుమారు రూ.2లక్షలు ఆర్థిక సహకారంతో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన భక్త రామదాసు స్మారక గ్రంథాలయంను నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్ర, రిటైర్డ్ అసిస్టెంట్ కలెక్టర్ గండికోట భాస్కర్ ప్రారంభించారు. ఈ గ్రంథాలయంలో దాదాపు 2,500 పుస్తకాలను సిద్ధంగా ఉంచారు. ప్రముఖ కార్టూనిస్టు శంకర్ సతీమణి జి.మంగ ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కావడంతో కార్టూనిస్టు శంకర్ పెద్ద మొత్తంలో పుస్తకాలను, ఆయన గీసిన జాతీయ నాయకుల చిత్రపటాలను సతీమణి చేతుల మీదుగా గ్రంథాలయం నిర్వహాకులకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కృషిని ప్రశంసించారు. విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయం ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. వీరి స్ఫూర్తితో పూర్వ విద్యార్థులు కూడ సేవ కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపగాని రమేష్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు వంగవీటి పవన్ కుమార్, పూర్వ విద్యార్థులు ములుగు రాఘవేంద్రరావు, మల్లికార్జున శ్రీనివాసరావు, ప్రమీల, అరుణ, రేలా నరసింహారెడ్డి, పుల్లారావు. పాపారావు, పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచితంగా గాలి కుంటు వ్యాధుల నివారణ టీకాలను సభ్యులుగా చేసుకోవాలి.

### డాక్టర్ షేక్ జానీ పాషా....

*తిరుమలాయపాలెం, మార్చి 10(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని సుబ్బయ్య గ్రామంలో గాలి కుంట నివారణ వ్యాధులకు డాక్టర్ షేక్ జానీ పాషా ఆధ్వర్యంలో ఉచిత టీకాలు కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 60 గేదెలకు మొత్తం 65 125 వాటికి టీకాలు చేయడం జరిగిందని డాక్టర్ షేక్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీ వరకు జరుగుతుందని కావున ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని పశువులకు ఎటువంటి రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధారతో అనుసంధానమైన చరవాణి నెంబర్ ను ఆన్లైన్లో నమోదు చేసుకొని ఓటీపీ ద్వారా ఈ కాలనీ వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వాతి రెడ్డి, కార్యదర్శి రాజు, పశు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి గ్రామంలో 100 కెవిఎ ట్రాన్స్ఫర్ ఫర్ ఏర్పాటు.

### విద్యుత్ అధికారులకు గ్రామ సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామస్తులు...

*తిరుమలాయపాలెం, మార్చి 10(ప్రభాత వార్త)*

యాసంగి కాలం సమర్పిస్తున్న నేపథ్యంలో ఈ సందర్భంగా రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం స్థానిక విద్యుత్, మరియు గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ కృషితో రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎంపీడీసీఎల్ తరపున కాకరవాయి గ్రామంలో వ్యవసాయ రైతులకు విద్యుత్ సరిపడ సరఫరా చేసేందుకు కొత్త 100 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని ఆ పరిది విద్యుత్ ఏ ఏఈ మనీర్ పాష తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల కోరిక మేరకు సంబంధిత జిల్లా, మండల పరిధి



అధికారులకు ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యను పరిష్కరించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ అధికారులతో మంతనాలు జరిపి సమస్యలపై స్పందించి సమస్యకు స్వాసిత పరిష్కారం అందించిన స్థానిక సర్పంచ్ గూడూరు ఉపేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతో పాటు గ్రామ రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ క్లాసులు ఎంతో ఉపయోగం

*నేలకొండపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

విద్యార్థుల విద్యను ఆధునీకరించడంతో పాటు ప్రతిభావంతంగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ క్లాసులు ఎంతో ఉపయోగపడతాయని లీడ్ ఆర్గనైజేషన్ రీజినల్ మేనేజర్ సయ్యద్ జానిమియా వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోనిగౌతమ్ స్కూల్ నందు పాఠశాల




యాజమాన్యం, లీడ్ ఆర్గనైజేషన్ తో కలిసి విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోడిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కొత్త విధానం ద్వారా విద్యార్థులు స్మార్ట్ బోర్డులు, డిజిటల్ కంటెంట్, విజువల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఎలా పనిచేస్తాయి, విద్యార్థుల అభ్యాసంలో అవి ఎలా సహాయపడతాయి అనే విషయాలను పూర్తిగా వివరించారు. అలాగే తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోగౌతమ్ స్కూల్ యాజమాన్యం కనపర్తి కోటేశ్వర రావు, కనపర్తి నాగేశ్వర రావు, చక్రధర్, లీడ్ ఆర్గనైజేషన్ ఏరియా మేనేజర్ ఇలియాస్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

### జిల్లా పశువైద్యాధికారి ఎం వెంకటేశ్వర్లు దామరచర్ల గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు కార్యక్రమం

*చంద్రుగొండ ప్రభాతవార్త*

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ పి సావిత్రి ప్రారంభించి పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి ఎం వెంకటేశ్వర్లు పాల్గొని రైతును ఉద్దేశించి మాట్లాడారు. రైతుల ఆర్థికాభివృద్ధికి పశు సంపద, పశువుల ఆరోగ్యం అత్యంత కీలకమని అన్నారు. పశువులకు టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించి, పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకితే పశువులకు తీవ్ర జ్వరం వస్తుందని. కాలిగిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయి. నోటిలో పుండ్లు ఏర్పడి పశువులు మేత మేయక నీరసిస్తాయన్నారు. అలాగే వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా తగ్గుతుందని. దీంతో రైతులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులు చేసే పశువుల్లో పని సామర్థం తగ్గిపోతుంది. కోలుకున్న పశువులు అధికంగా ఆయాస పడతాయని. తద్వారా ఐదు శాతం మరణాలు సంభవిస్తాయి. అన్నారు. కావున రైతులందరూ తమ పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి వి సంతోష్, సిబ్బంది ఎండి సలీం, ఆకుల శ్రీనివాస్, నరేష్, రాము, దాసు, సురేష్, ప్రసాద్, రైతులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు నిర్వహించాలి

**జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**జిల్లా వ్యాప్తంగా హాజరు కానున్న 13135 మంది విద్యార్థులు...**

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 10 ప్రభాతవార్త: ఈనెల 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి సెక్షన్ అమలు, జిరాక్స్ కేంద్రాలపై నియంత్రణ వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాల విషయంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి ౹, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, డి పి ఓ సుధీర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా నేత్రం ఆగిందా.. ఆపారా?

**ఇల్లందు సబ్ డివిజన్ కార్యాలయంలో 'కోటరి' రాజ్యం?**

**నిఘా కెమెరాలు పనిచేయకపోవడం వెనుక అనుమానాలు**

**అధికారికి చేరువలో 'కోటరి' హవా అన్న ఆరోపణలు**

**సామాన్యుల ఫైళ్లు పెండింగ్.. కోటరి ఫైళ్లు క్షణాల్లో క్లియర్?**

**అధికారి ఛాంబర్‌లో గంటల తరబడి సమావేశాలపై ప్రజలు ఆగ్రహం**

**నిఘా పునరుద్ధరించాలి.. కోటరి వ్యవస్థపై చర్యలు తీసుకోవాలి**



ఇల్లందు, మార్చి 10 ప్రభాతవార్త: ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వ కార్యాలయం.. ఇప్పుడు అనుమానాల కేంద్రంగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇల్లందు సబ్‌డివిజన్ పరిధిలోని ఓ ప్రధాన శాఖ కార్యాలయంలో సీసీ కెమెరాలు అకస్మాత్తుగా పనిచేయకపోవడం వెనుక అసలు కారణమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇది సాధారణ సాంకేతిక లోపమా.. లేక అక్కడ జరిగే వ్యవహారాలు బయటపడకూడదనే ఉద్దేశంతో నిఘానేత్రాల స్విచ్ ఆపేశారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా ఆ కార్యాలయంలో అధికారిక వ్యవహారాల కంటే 'కోటరి' వ్యవస్థే ఎక్కువగా నడుస్తోందనే ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారి కార్యాలయానికి రాకముందే ప్రధాన కూడళ్లలో కనిపించే కొంతమంది వ్యక్తులు, ఆయన రాకతోనే కార్యాలయానికి చేరుకుని నేరుగా ఛాంబర్‌లోకి ప్రవేశిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వీరే అక్కడి వ్యవహారాలను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు వందల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చే రైతులు, సామాన్య ప్రజలు తమ దరఖాస్తులతో కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తుండగా.. 'కోటరి' సూచించిన ఫైళ్లు మాత్రం క్షణాల్లో కదులుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో అధికారిక విధానాల కంటే వ్యక్తిగత ప్రభావమే పనిచేస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే.. ఆ అధికారి ఛాంబర్‌లోకి బయటి వ్యక్తులు తరచూ వెళ్లి గంటల తరబడి సమావేశాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజా సమస్యల పరిష్కారం కోసమా.. లేక మరే ఇతర ప్రయోజనాల కోసమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సమయంలో కార్యాలయంలోని కొన్ని సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వెనుక కూడా పెద్ద వ్యూహమే ఉన్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరు వస్తున్నారు? ఎవరికి ఎంత ముట్టజెప్పుతున్నారు? అనే వివరాలు బయటపడకుండా ఉండేందుకే నిఘా వ్యవస్థ నిలిపివేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయం ప్రైవేట్ వ్యక్తుల అడ్డాగా మారిందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం పై అధికారులకు తెలిసినా ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ కార్యాలయంలో నిలిచిపోయిన సీసీ కెమెరాలను పునరుద్ధరించడంతో పాటు, అక్కడ ఏర్పడిన 'కోటరి' వ్యవస్థపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఐడీఓసీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**శ్రమదానంలో కలెక్టర్ అంకిత్...**



కొత్తగూడెం, మార్చి 10 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడ ుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం ఐడీఓసీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ స్వయంగా పాల్గొని కార్యాలయ పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగిస్తూ శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, అందరి సహకారంతోనే ఇది విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే పేదలకు పట్టాలు పంపిణీ

మొదటి పేజీ తరువాయి..

ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు. గత నెల 24 వ తేదీన భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం సుమారు 900 మందికి పైగా పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లను రెవెన్యూ అధికారులు, పోలీస్ ల సహకారంతో కూల్చి వేశారు. ఆ తరువాత పలు పార్టీలకు చెందిన నాయకులు బాధితులను పరామర్శించారు. వారికి మద్దతుగా నిలవడం తో ఈ ఘటన రాష్ట్రం లో సంచలనం గా మారింది. దీంతో ప్రభుత్వం పలు విమర్శలను ఎదుర్కొంది. ఆ తర్వాత ప్రభుత్వం దిగి రాక తప్పలేదు. మార్చి 15లోపు మీకు పట్టాలిస్తాం.. అండగా ఉంటాం" అని వెలుగుమట్ల నిర్వాసితులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన హామీ అక్షర సత్యం కాబోతోంది. మాట ఇస్తే మడమ తిప్పని నేతగా పేరున్న ఆయన, తాను విధించుకున్న గడువు కంటే నాలుగు రోజుల ముందే బాధితులకు, భూదాన్ నిర్వాసితుల కళ్లలో ఆనందాన్ని నింపేందుకు ఏర్పాట్లు చేశారు.

మాట ఇచ్చారు.. ముందే నెరవేరుస్తున్నారుదళారుల ఉచ్చులో చిక్కి, గూడు కోల్పోయి, చీకట్లో మగ్గుతున్న వెలుగుమట్ల బాధితుల సమస్యను మంత్రి పొంగులేటి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇటీవల జరిగిన ముఖాముఖిలో వారి గోడును విని చలించిపోయిన ఆయన, వెనువెంటనే అధికారులను రంగంలోకి దింపారు. రాజకీయాలకు తావులేకుండా, అత్యంత పారదర్శకమైన సర్వేను పూర్తి చేయించారు. 24 మంది తహసీల్దార్ల తో సర్వే నిర్వహించి నిజమైన నిరుపేదలను గుర్తించారు. బుధవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి లబ్దిదారులకు స్వయంగా మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ఇదే సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు...

ఒకే వేదికపై రెట్టింపు ప్రయోజనంమంత్రులు పొంగులేటి ,తుమ్మల ప్రత్యేక చొరవతో బాధితులకు కేవలం స్థలమే కాకుండా, ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం కూడా మంజూరైంది. ఈ ప్రక్రియలో భాగంగా

311 మందికి ఇంటి స్థలం లేని వారికి ఖీపట్టాఖీతో పాటు ఖీఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రంఖీ ఇస్తారు.

101 మందికి ఇప్పటికే స్థలం ఉన్న వారికి నేరుగా ఖీఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రంఖీ అందజేస్తారు. మొత్తంగా 412 కుటుంబాలకు శాశ్వత గృహ యోగం కలగబోతోంది. పేదల రక్తం తాగే దళారీ వ్యవస్థపై మంత్రి పొంగులేటి ఉక్కుపాదం మోపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, లంచాలకు తావులేకుండా నేరుగా మంత్రులే బాధితుల చేతికి పట్టాలు ఇస్తుండటం జిల్లా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఇచ్చిన మాట కంటే ముందే బాధితులకు న్యాయం చేస్తుండటంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## విద్యార్థుల లక్ష్యసాధనలో విద్య కీలక పాత్ర

**ప్రరస దంపతులుపరస దంపతులచేకాలేజీకి కంప్యూటర్ వితరణ**

కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త

ప్రతినిధి విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలంటే విద్య అనేది కీలకపాత్ర వహిస్తుందని పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్స పట్టాభి రామారావు విజయలక్షి ్మ దంపతులు అన్నారు.మండల కేంద్రమైన



కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మల్లాది సుబ్బమ్మ ట్రస్ట్ నిర్వాహకులు మల్లాది కార్తీక్ విజయలక్షి ్మల సహకారంతో అందజేసిన కంప్యూటర్ను పరస పట్టాభి రామారావు విజయలక్షి ్మ దంపతులు20 వేల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ను మంగళవారం ప్రిన్సిపాల్ విజయ కుమారికి వితరణగా అందజేశారు. అనంతరం పరస దంపతులను ప్రిన్సిపాల్ కళాశాల సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు.జీవితంలో విద్య ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని ఎంతోమంది విద్యార్థులకు తమ ట్రస్ట్ తరఫున ఆర్థిక సహాయం అందజేయటం సంతోషంగా ఉందన్నారు. తమ వంతు సహకారం కాలేజీకి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని జీవితంలో ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీలు ముమ్మరంగా పారిశుధ్య పనులు

## కొత్త తండా గ్రామ సర్పంచ్

కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని గ్రామపంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయని మంగలి తండా గ్రామ సర్పంచ్ ధారావత్ వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి



మండలం మంగలి తండా గ్రామపంచాయతీలో మంగళవారం ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీ కార్యదర్శి మోహన్ బాబు పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూవేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో బోర్ల మరమ్మత్తులు పూర్తి చేసినట్టు తెలిపారు. ప్రతి ఇంటికి నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తున్నట్టు తెలిపారు. రహదారులపై పశువులను కట్టి వేయవద్దని అలా చేస్తే జరిమానా విధించబడుతుందన్నారు పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. వార్డుల వారి సమస్యలను గుర్తించామని దానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ.

ఏన్కూరు,మార్చి10, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉ న్నత పాఠశాలలో చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చంద్రు వారి కుమారులు బి.వీరన్న..బి.రవి ఆధ్వర్యంలో వారి నాన్న చంద్రు జ్ఞాపకార్థంగా పదోవ తర గతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని వితరణగా పాఠశాల ప్రధానోపాధ్యాయు లు..ఉపాధ్యాయులు చేతులపై విద్యార్థులకు



అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం సుమారు మూడు వందల మంది గిరి జన విద్యార్థులకు పది పరీక్ష సామగ్రి అందించటం చాలా అభినందనీయమ ని వారి సేవలను ఆయన కొనియాడారు.అదే విధంగా బి.రవి మాట్లాడుతూ.. మార్చి 14 వ తేదీ నుండి జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఎలాంటి భ యం లేకుండా సన్నద్ధులు కావాలని..పరీక్షలు అంటే భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలి తాలలో మంచి మార్కులతో విజయం సాధించి సరస్వతి ఒడిలో చదువుకు న్న పాఠశాలకు..విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు..జన్మనిచ్చిన తల్లి దండ్రులకు.. మీరు ఉంటున్న గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావా లని ఆయన ఆకాంక్షి ంచారు.అలాగే పాఠశాలలో పనిచేస్తున్న బి.శారదా బా యి ఎస్జిటి విద్యార్థులకు వాటర్ బాటిల్లను వితరణగా అందించారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డీఎస్.నాగేశ్వం ్రావు,డిప్యూటీ వార్డెన్ బి.రవి,బి.శోభన్, బి.సింగ్యా,వి.రమేష్,కె.శ్యామల, ఉషశ్రీ,బి.శారదాబాయి,ఎం. చందర్ రావు,పి.శ్రీనివాస్,హరియా నాయక్,సౌందర్య,తదితరులు పా ల్గొన్నారు.

## రహదారుల పరిశుభ్రతలో పంచాయతీ సిబ్బందికి సహకరించండి

**గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్**

కారేపల్లి మార్చి 10ప్రభాతవార్త

గ్రామపంచాయతీ రహదారుల పరిశుభ్రత లో గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు.మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీలో మంగళవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రధానంగా ఇళ్లలో నీరు రహదారుల పైకి రాకుండా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక మేరకు పనులు పూర్తి చేస్తామన్నారు. వేసవి కాలంలో మంచినీటి



ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల అవసరాల కనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీ వ్యాప్తంగా వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు మంగ ఉపసర్పంచ్ పదవ వార్డు సభ్యులు బానోత్ సౌందర్య గ్రామస్తులు నరేష్ కోటి లాలు పద్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వాములు కావాలి

**గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య**

కారేపల్లి మార్చి 10 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వాములు కావాలని గేట్ కారేపల్లి గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య అన్నారు అన్నారు.మండల



పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. ప్రధాన రహదారుల ప్రక్కన జెసిబి తో చెత్తాచెదారాన్ని తొలగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. రహదారి మార్గాలపై పెంట కుప్పలను తొలగించాలని స్థానికులను కోరారు. ఇటీవల కాలంలో తరచుగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ ప్రదేశాల్లో ప్రమాదాల గురి అయితే సంబంధిత యజమాను లే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక పనులను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు .వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రజల అవసరాల కనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామేలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

**తాసిల్దార్ ఎ.సురేష్,ఎంపీడీవో పి.శ్రీనివాసరావు.**

కారేపల్లి, మార్చి 10,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించేందుకు నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు సమకూరుస్తుందని నిరుపేద పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష ్యమనిసింగరేణి మండల తాసిల్దార్ అనంతుల సురేష్,ఎంపీడీవో పి. శ్రీనివాసరావు,సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ అన్నారు.మండల కేంద్రంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలనాప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మండల వైద్యధికారి డాక్టర్ గుగులోతు సురేష్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్,స్త్రీ వైద్య సేవలు, నేత్రవైద్య సేవలు,పిల్లలు,ఎముకలు,దంత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో మొత్తం 332 మందికి వైద్య సేవలు అందించటం జరిగిందన్నారు. అలాగే రక్త పరీక్షలు 74 మందికి నిర్వహించామని,32 మందిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయన్నారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రేష్ఠ,డాక్టర్ రత్నమనోహర్,సూపెర్వైజర్ లు,నరసింహారావు,సూర్యం,జ్యోతి,సరస్వతి,విజయ తోపాటు పలువురు ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## డిజిటల్ తరగతులు అర్థమయ్యేలా చూడాలి.

**ఉన్నత పాఠశాలను సందర్శించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు.**

వైరా రూరల్ మార్చి10 ప్రభాతవార్త

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సందర్శించిన గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు.అనంతరం విద్యార్థితో కలిసి డిజిటల్ క్లాసులో కూర్చొని ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో డిజిటల్ తరగతులలోని ఇంగ్లిష్ బోధన విద్యార్థులకు



అర్థమయ్యేలా ప్రధానోపాధ్యాయులు చూసుకోవాలని,విద్యార్థులు బాగా చదువుకుని వందశాతం ఉత్తీర్ణత సాధించాలని గ్రామానికి ఎంతో మంచి పేరు తీసుకురావాలని సిరిపురం కేజీ గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి సిలబస్ విషయాన్ని అడిగి తెలుసుకొని ఉపాధ్యాయులు చెప్పే బోధన అర్థమవుతుందా లేదా అని విద్యార్థుల్ని అడిగి తెలుసుకొని పరిసర ప్రాంతాలలో సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు పాఠశాల హెచ్ఎం, గ్రామ సెక్రెటరీ పాల్గొన్నారు..



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయండి

### వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

వైరా టౌన్ మార్చి10 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక తొమ్మిదో వార్డ్ నందు క్లీనర్ గ్రీన్ లో భాగంగా ఇందిరమ్మ కాలనీలో మురికి కాలువలను తీపించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి కాలనీవాసులు చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఇందిరమ్మ కాలనీలోని ప్రాథమిక పాఠశాల సందర్శించి పిల్లల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులకు పరీక్షల్లో వచ్చిన మార్కుల పరీక్ష పేపర్లను పరీక్షి ంచారు. శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ ఇందిరమ్మ కాలనీ వాసులపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఇందిరమ్మ కాలనీ పక్కనున్న వాగు వర్షాలు వచ్చి పొంగినప్పుడు ఇళ్లలోకి వరద నీరు రాకుండా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషితో రిటర్నింగ్ వాల్ కొరకు దాదాపు 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఈ 99 రోజుల ప్రణాళిక విజయవంతం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిగొండ మహేష్, మామిడాల నవీన్, కొక్కిరేణి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పింజరమడుగులో రామాలయానికి రంగుల వితరణ

### ముందుకొచ్చిన దాత ఏపూరి వీరయ్య దంపతులు

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో రామాలయం కు రంగులు వే సేందుకు అదే గ్రామానికి చెందిన సింగ రేణి విశ్రాంతి ఉద్యోగి ఏపూరి



వీరయ్య సుజాత దంపతులు ముందుకొచ్చి రం గులు వేయిస్తు న్నారు. ఆలయ నిర్మాణం చేసి 8 సంవత్సరాలు కావడంతో ఆలయా నికి పూర్తిగా రంగులు వెలిసిపోవడంతో, త్వరలో జరగనున్న రాముల వారి కళ్యా ణానికి ఆలయాన్ని ముస్తాబు చేసేందుకు, ఇదే గ్రామానికి చెందిన సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన వీరయ్య దంపతులు ముందుకు వచ్చి గత రెండు రోజులుగా ఆలయానికి రంగులు వేపిస్తున్నారు. దీంతో వారిని గ్రా మస్తులు అభినందిస్తున్నారు.

## కొత్త లింగాలలో ముమ్మరంగా అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు మురుగు కాలువలు పరిశుభ్రం

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మంగళవా రం ముమ్మరంగా అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మురుగు కాలువ లను శుభ్రపరిచారు. చెత్తాచెదారని తొల గించారు. ఆయా పనులను మండల పంచాయతీ అధికారి శాస్త్రి పర్యవేక్షి ంచా రు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పల్లెల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య మెరుగుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీవో శాస్త్రి, సర్పంచ్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పారిశుద్ధ పనులు నిర్వహించడం ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసు కుంటున్నట్టు వివరించారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చేతిపంపులకు మరమ్మతులు కూడా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. నిరంతరం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకు ంటున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శిబి. రమేష్, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొ న్నారు.



## సోషల్ ఆడిట్ అంతా పక్కానే... సమాజవగాహనాలోపమే అడ్డంకి ...!

కొణిజర్ల మార్చి 10 ప్రభాత వార్త :

ప్రభుత్వ పథకాల అమలు, జరిగిన పనుల తీరుతెన్నుల నివేదిక పత్రాల తనిఖీతో పాటు అందులో ఉన్నది, ఉన్నట్లే, క్షేత్రస్థాయిలోనూ జరిగిన పనులు వాస్తవాలు అవునో కాదోననే దానిపై ఆయా ప్రభుత్వ పనుల పారదర్శకతను ప్రజా క్షేత్రంలో, నిగ్గు తేల్చి ప్రజల మధ్యన జవాబుదారీతనాన్ని రుజువు చేసేందుకే ప్రభుత్వం ప్రత్యేక స్వతంత్ర సంస్థ సోషల్ అడిట్ విభాగన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ఆయా పనుల పర్యవేక్షణ భాద్యతను కల్పిస్తుంది. ఇట్టి ప్రక్రియతో ప్రభుత్వ పాలనా పనితీరు పారదర్శకతను ప్రజలకు అద్దంలా చూపించి రుజువు చేసే గొప్ప బాధ్యత సంబంధిత సోషల్ ఆడిట్ (సామాజిక తనిఖీ) విభాగాధికారులపై పక్కా భాద్యత ఉన్నది వస్తవమే గానీ.. అట్టి అధికారులు చేసే ఆడిట్ అంతా కేవలం పత్రాల ఆధారంగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడం, తూతూ మంత్ర మొక్కుబడిగా గ్రామసభ అనే పేరుతో ఐదు పది మంది లేదా నాయకుల మధ్యన విధానలోపంగా నిర్వహించి మమా అనిపించి చేతులు దులుపుకొని వెళ్లడమే ప్రస్తుతం జరుగుతున్న సోషల్ అడిట్ విదానమని కొందరు ప్రజల విమర్శ.. అదే వాస్తవమనడానికి బలమైన సాక్ష ్యమే అసలు సోషల్ ఆడిట్ అంటే ఏమిటనే విషయంపై ప్రజలకు ఒక్క పొల్లంత అవగాహన కూడా లేకపోవడం దురదృష్టం.. కాగా సంబందించిన అధికారులు ఇట్టి సామాజిక తనిఖీ విధివిధానాలపై అవగాహన కల్పించకపోవడమే సమస్యకు ప్రధాన అడ్డంకి మూలంగా మారింది. ఇలా అవగాహన లేని ప్రజల మధ్యలో ప్రజల్లో లోక భూయిష్ట ఆడిట్ చేసినా చేయకపోయినా లాభమేంటనేదే ప్రశ్న. కాగా ప్రస్తుతం కొణిజర్ల మండలంలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత 202425 వరకు జరిగిన పనులపై ఈ నెల 9 నుండి 14 వరకు నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ విధానం జరుగుతున్న తేరే నిదర్శనం. దీనిలో భాగంగా అంతా హడావిడితో సోషల్ ఆడిట్ అధికారులు మాస్టర్ రోల్స్, బిల్లులు తీసుకొని వాటి ఆధారంగా సాయి కి వెళ్లి పరిశీలించి, అనంతరం ఆయా గ్రామాల్లో పలానా రోజు గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని వాట్సాప్ గ్రూపులో, కొన్నిచోట్ల అందరికి తెలిసేలా సాటింపు వేసి సరి పెట్టి వచ్చిన వారితో కార్యక్రమం ఇస్తున్నారు. కాగా అటు గ్రామ సభకు వెళ్లిన వారికి కూడా ఆయా పనుల పరిదెంత, వాటి ఖర్చులు లెక్కలు ఎంత అనే అవగాహన లేకపోవడంతో.. అక్కడ సోషల్ ఆడిట్ అధికారులు తెలిపే వివరాలు విని సంతకం పెట్టి వెని తిరగడం జరుగుతుంది. ఇలా ఐతే ప్రభుత్వ ప్రభుత్వ పథకాల పనితీరుపై నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనుల పారదర్శకతను క్షేత్రస్థాయిలో వెతికి పట్టి చూడటం కాదుగాకకాదనతమే కాక ప్రజల్లో జవాబుదారీతనాన్ని నిమటంలో విఫలం కావడమే నని పలువురు మేధావులు, ప్రజా ప్రతినిధులు శంకిస్తున్నారు. సంబంధిత స్పందించి సోషల్ ఆడిట్ విధివిధానాలను ప్రజా బహుల్యానికి చేరువయ్యేలా ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రభుత్వ పనితీరుకు అద్దం పట్టేలా ప్రజా జవాబుదారీగా ముందుకు వెళ్లి, అవినీతిరహిత ప్రజా పాలనకు బంగారు బాటలు వేయాలని, ప్రజలు ప్రజాస్వామిక వాదులు కోరుతున్నారు.



## ఆశ వర్కర్లకు తక్షణమే వేతనాలు చెల్లించి ఆదుకోవాలి

### సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను

కామేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:

ఆశ వర్కర్లకు తక్షణమే ప్రభుత్వం వేతనాలను చెల్లించి ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదనపు డాక్టర్ జి. శిరీష కు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు మంగళవారం వేతనాలు చెల్లించి ఆదుకోవాలని లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి శ్రీను మాట్లాడుతూఆశ వర్కర్ల కు వేతనాలు సకాలంలో అం దించాలని కోరారు. వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో వారు నానా అవస్థ లు పడుతున్నారని అన్నారు. ఆశా వర్కర్లు చేస్తున్న పనిని గుర్తించి వారిని ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని, ప్రతి నెల ఒకటో తేదీ వేతనాలను చెల్లించాలని కో రారు. వారి పని భారాన్ని తగ్గించాలని కో రారు. ఈ కార్యక్రమంలో సిఐటియు యూని యన్ ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు కొర్ర నీల, మండల కమిటీ సభ్యురాలు చీ మల పుష్ప, మణి, రాంబాయి, జ్యోతి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఆధునిక వ్యవసాయ పద్ధతులు వినియోగించాలి

### వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య

వైరా రూరల్ మార్చి 10 ప్రభాతవార్త

వైరా మండలం సోమవరం రైతు వేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన సంస్థ ఆత్మ వారి ఆధ్వర్యంలో రైతులకు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలకు మధ్య చర్చగోష్టికార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి. పుల్లయ్య వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణశ్రీ గారు, మట్టూరి వెంకటేశ్వర రావు హాజరు అయ్యారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు వినియోగించాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా యూరియా యాప్ యొక్క వినియోగం బుక్ చేసుకునే విధానం సాగును జోడించే వివరాల గురించి రైతులు తెలియడం జరిగింది అంతేకాకుండా ఆయిల్ ఫామ్ లో వరి అంతర పంటగా సాగు చేయు విధానం గురించి మరియు మెలకువలుగురించితెలియజేయడం జరిగింది అత్యంత వ్యవసాయ నూతనవ్యవసాయపద్ధతులగురించివివరించడంజరిగింది .అదేవిధంగా నానో యూరియా వాడకం ఇతర డ్రోన్ స్ప్రే చేయడంఇటువంటిఆధునికవ్యవసాయవిధానంరైతులుఅలవర్చుకోవాలని ఈ కార్యక్రమంలో రైతులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైరా కె. వి. కె శాస్త్రవేత్త పావని మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజూఖాన్ హార్టికల్చర్ ఆఫీసర్ వేణు విస్తరణ అధికారులు వెంపటి కీర్తి, వాసంతి పరిటాల వెంకయ్య సపావత్ సైదులు మేడా రాజేష్ అదేవిధంగా వార్డ్ కౌన్సిలర్ డి .వెంకటేశ్వర్లు రైతులు షేక్ సైదులు కొల్లి హనుమంత రావు కొల్లి నరసింహారావు శ్రీను నాగబత్తిని రమేష్ తదిత రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





# అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం

**చర్ల ప్రభాతవార్త:** లక్ష్మీ ్మ కాలనీ పంచాయతీ పరిధిలో ని



జాంబవంతుడి గుట్టలపై వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని ఆలయ నిర్వహకులు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరి రోజు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణాన్ని గిరిజన పూజారులు గిరిజన ఆచార సంప్రదాయాలలో ఎల్లమ్మ కళ్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. అమ్మ వారి కల్యాణాన్ని తిలకించడానికి అశేష జనావాహం జాంబవంతుడి గుట్టలకు పయాణమైన్నారు. అమ్మ



వారి కళ్యాణానికి బీరబోయిన శంకర్ రాణి దంపతులు మరియు ఆర్ ఎస్ కిరణా దంపతుల పట్టు వస్త్రాలను సమర్పించారు. మహిమాన్వీత అమ్మలగన్న అమ్మ ను దాతలు ఇచ్చిన పట్టు వస్త్రాలతో అలంకరించితే అమ్మ యొక్క దివ్య రూపాన్ని చూడడానికి రెండు కళ్ళు సరిపోవు అనడంలో అతిశయోక్తి లేదు. జాంబవంతుడి గుట్ట రేణుక ఎల్లమ్మ యొక్క నామస్మరణతో దద్దరిల్లిపోయింది. గిరిజన పూజారులు శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణాన్ని భక్తుల మదిని పులకించే విధంగా కన్నుల విందుగా అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం ఆర్ఎస్ కిరాణా వారు భక్తులందరికీ అన్నదాన ప్రసాదాలను అందించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు పూజారి మడకం దేవా చంటి భరత్ మడకం చందు మడకం రాము తోలెం మల్లయ్య బీరబోయిన శంకర్ గోగికార్ రామలక్ష్మణ్ ఏర్పాట్లను చేశారు.

# విజయవంతమైన స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్

**చర్ల ప్రభాతవార్త:** మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొయ్యూరు లో ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం మిషన్ హెల్త్ 100 డేస్ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ డి.ఆమ్.హెచ్.ఓహ్ డాక్టర్ శ్రీధర్ గారి ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం లో చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గ్రామాలలో నుండి మూడు వందల రెండు మంది ఆరోగ్య సేవలు పొందటం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి డిప్యూటీ డి.ఆమ్.అండ్ హెచ్ ఓహ్ డాక్టర్ శ్రీధర్ గారు మాట్లాడుతూ ఈ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్ సక్సెస్ అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్య సిబ్బంది ,ఆషా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధతో అనారోగ్యం తో బాధ పడుతున్న వ్యక్తులను గుర్తించి ఈ ఆరోగ్యశిభిరానికి తరలించడం వలన ఈ ఆరోగ్య శిబిరం సక్సెస్ అయిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ సునీత (గైనకాలజిస్ట్), డాక్టర్ వంశీకృష్ణ



(ఆర్థోపెడిక్)డాక్టర్ ప్రియాంక (పీడియాట్రిక్)డాక్టర్ క్రాంతికుమార్(కంటి స్పెషలిస్ట్), డాక్టర్ పి తిరుపతి రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని సర్పంచ్ కాక రాజుగారు ప్రారంభించారు. మండల తహసిల్దార్ శ్రీనివాసరావు యం.పిడి ఓహ్ ఈదయ్య గారు డిప్యూటీ తహసిల్దార్ ఎస్ ముదిరాజు డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్ , మొబైల్ డాక్టర్ సచిన్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త:**

కల్లూరు లో నూతన డంపింగ్ యార్డ్ ( కాకతీయ షుగర్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో ) స్థలాన్ని మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఎఎంసి చైర్మన్ భాగం నీరజ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు, 16 వ వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, మున్సిపల్ మేనేజర్



నాగేశ్వరరావు, కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎండిఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిరోధానికి టీకాస్త్రం

**కల్లూరు, మార్చి 10, ప్రభాతవార్త:** కల్లూరు లోని సిహెచ్సి వైద్యశాలలో హెచ్ పి వి టీకా కార్యక్రమాన్నిమున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైద్యులు రమేష్, నవ్య కాంత్ లు మాట్లాడుతూ హెచ్ పి వి టీకాలు వేయించడంతో ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ప్రభుత్వం బాలికల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని పలు వైద్యశాలలో ప్రారంభించారు. 14 సంవత్సరాలు నిండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్ ను వేస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి మార్కెట్ కమిటీ



చైర్మన్ భాగం నీరజాదేవి, తాసిల్దార్ పులి సాంబశివుడు, కౌన్సిలర్లు కనపర్తి శ్యామల, సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏఎన్ఎంలు, గురుకుల విద్యార్థినిలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాల జన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 10;**

అశ్వాపురం మండల కేంద్రంలో మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెట్టి సురేష్ మాట్లాడుతూ. బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించిన మహానీయురాలు సావిత్రీబాయి పూలే అని, కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన తొలి తరం పోరాట యోధురాలు భారతదేశ



తొలి మహిళ ఉపాధ్యాయురాలు. గొప్ప సంఘసంస్కర్త,స్త్రీలు ఇంటిదగ్గర ఉండాలి తప్ప బడిలో పుస్తకాలు పట్టుకోకూడదనే క్రూర భావాలు బలంగా అమలు జరుగుతున్న ఆ రోజుల్లో తన భర్త జ్యోతి బాపూలే ప్రోత్సాహంతో ఆడపిల్లలు చదువు కోసం సనాతన సంప్రదాయ వాదులతో. హోరా హోరీగా పోరాడి తన లక్ష్యాన్ని సహకారం చేసుకున్న మహోన్నత స్త్రీమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి అన్నారు. తాను స్వయంగా 17 విద్యా సంస్థలను నెలకొల్పి ఆడపిల్లలకు చదువును నేర్పిందని, ఆమె తన జీవిత పర్యాంతం ఆడపిల్లల చదువు కోసం ఇతర సామాజిక సేవల కోసం విశేషంగా కృషి చేసిన ఆదర్శమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ధ్రువకుమార్ ,చెట్టి మల్లేష్. మనోజ్.కరక పెల్లి డేవిడ్. గుణికంటి రవి. ఉండేటి రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారం చేయడం సిగ్గు మాలిన చర్య

**- మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**

**మణుగూరు ప్రభాతవార్త, మార్చి 10:**



మణుగూరులో బీసీ గురుకులం విద్యార్థుల ఆరోగ్యం పట్ల 24 గం పర్యవేక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం పై అసత్య ప్రచారం చేయడం బిఆర్ఎస్ పార్టీ నాయకుల సిగ్గు మాలిన చర్య అని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులకు జరిగిన అనారోగ్య సమస్య తెలిసిన వెంటనే ఎమ్మెల్యే పాయ అస్పత్రి వైద్యుల్ని, జిల్లా వైద్య అధికారులు అందరితో సమన్వయం చేసి మణుగూరు ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో దగ్గరుండి పర్యవేక్షించి పిల్లలతో పిల్లల తల్లిదండ్రులతో గురుకుల హాస్టల్ సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం చేపించి వారికి ధైర్యంగా అండగా నిలబడ్డారని అన్నారు. రాత్రి అనగా పగలనక హాస్టలని హాస్పిటల్ ని పర్యవేక్షించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఇసుక వ్యాపారం చేసుకుంటుండుఅని నిందలు వేయడం సిగ్గుమాలిన పని పినపాక ఎమ్మెల్యే పట్ల ప్రజల ఆదరణ చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయ కులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకో కొంటే ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఆయన తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థత పై సమగ్ర విచారణ చేపట్టాలి

**- మణుగూరు మండల సీపీఐ నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 10:**

మణుగూరులోని ఎంబీసీ( బాలికల)గురుకుల పాఠశాలలో చదువుతున్న 17 మంది విద్యార్థులు అస్వస్థత పై సమగ్ర విచారణ చేపట్టాలని అస్వస్థతకు కారణమై విద్యార్థులు ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న దానిపైజిల్లా కలెక్టర్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలనిసీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శి లు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థుల ను కలిసి వారితో మాట్లాడారు. ఫుడ్ పాయిజన్ జరిగిందా, వంట లో కల్తీ ఇంకేమైనా జరిగిందా , అనే దానిమీద విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఉన్నటువంటి అన్ని వసతి గృహాలను సంబంధిత అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించాలని అన్నారు. హాస్టల్లో విద్యార్థులు ఏ విధంగా జీవిస్తున్నారు, ఏ విధంగా భోజన వసతి ఎలా ఉంది , తెలుసుకోవాలని, అధికారులే కాకుండా ఎమ్మెల్యే, ఎంపీలు కూడా హాస్టల్లో నిద్రించాలని అప్పుడే విద్యార్థుల సమస్యలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలుస్తాయని వారన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చించి వారికి అన్ని సదుపాయాలు అందించాలని లక్ష్యంతో చేస్తుంటే, ఇలా జరగడం దురదృష్టకరమని ఇలాంటి భవిష్యత్తులో జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ..సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు,ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ వజ్రా వెంకటేశ్వర్లు,కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు కన్నెబోయిన ప్రసాద్ గారబోయిన నరేష్ గుంటక రంజిత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆవుల సర్వేశ్వరరావు తదితరులు లు పాల్గొన్నారు.

# గాయత్రి పరివార ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్‌కు సన్మానం

**ఇల్లందు ,మార్చి 10, ప్రభాతవార్త:**

మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లందు గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో 24 ఏరియా యుపిఎస్ పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రంలో గత 30 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ శకుంతల, అంగన్వాడి ఆయాగ పనిచేస్తున్న లక్ష్మీ ్మనరసులను గాయత్రి పరివార్ 24 ఏరియా బాధ్యులు కాతం సరోజ, పులిపాటి ప్రేమలత రమాదేవిల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి మెమొంటో అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన 24 యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుసంధ్యారాణి, టీచర్లు నాగమణి , అదిలక్ష్మి ్మలు వారిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ



30 ఏళ్లుగా చిన్నారులకు సేవలు అందించడం, ఓనమాలు నేర్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రంలో రవీందర్ మధు పాల్గొన్నారు.

# వల్లభి ఉన్నత పాఠశాలలో నాలుగు పుస్తకాల ఆవిష్కరణ

**- విద్యార్థులు, ఉపాధ్యాయుల రచనలకు ప్రశంసలు**

**ముదిగొండ ప్రభాతవార్త:** మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు బండి ఉష అధ్యక్షతన నాలుగు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సాహిత్యాసక్తిని పెంపొందించే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు రచించిన "వల్లభి వజ్రాలు" కవితల పుస్తకాన్ని గ్రామ సర్పంచ్ బిక్షాల బిక్షం ఆవిష్కరించారు. అలాగే విద్యార్థులు రచించిన మరో పుస్తకం "వల్లభి కథల బండి" ను ఐతరాజు మనోహర్ రావు ఆవిష్కరించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు బండి ఉష రచించిన "చిరుజల్లు" బాలల కథల సంపుటిని పోట్ల వెంకట ప్రసాద్ ఆవిష్కరించగా, మరో కవితా సంపుటి "మన్యంలోకి" పుస్తకాన్ని లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచన ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, రచనా ప్రతిభ పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, దాతలు రవీంద్ర, సాగర్, దాసు, మరియు ఉప సర్పంచ్ ఏనుగుల రమేష్, వెంకటనారాయణ, వల్లభి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాలి కుంటివ్యాధి టికాలను రైతులు తమ పశువులకు వేయించుకోవాలలి

**- పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్**

**బోనకల్,ప్రభాతవార్త :** మండల పశు వైద్యశాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బోనకల్ గ్రామంలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ బోనకల్ గ్రామంలో మొత్తం 96 పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు చెప్పారు. ఏప్రిల్ 10వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైతుల తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టీకాలు వేయటం వలన పశువులు బలంగా ఉండటంతో పాటు పాడి పశువులు అయితే మరింత సురక్షితంగా



ఉంటాయన్నారు. ఎటువంటి వ్యాధులు రాకుండా ఈ టీక నిరోధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరీదు శేషు, అంతోటి శ్రీను, షేక్ నాగులమీర, జర్పుల శ్రావణి, గ్రామ పంచాయతీ సెక్రటరీ కోలా రాజేశ్వరి, పశుసంవర్ధకశాఖ సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్ గరిడేపల్లి నాగేంద్ర కుమార్, రవికృష్ణ, వెంకటనారాయణ, శ్రీకాంత్, పశుమిత్ర త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కాన్పుల సంఖ్య పెంచాలి

**- ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ**

బోనకల్, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, ఎన్ హెచ్ ఎం డి పీ ఓ దుర్గ, హెచ్ ఈ ఓ సత్యనారాయణ లు మాట్లాడుతూ. డాక్టర్ అరుణ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య పెంచాలని సూచించారు. ఎన్ సి డి ( అసంక్రమిత వ్యాధుల) స్క్రీనింగ్ ను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు మరియు ఆన్లైన్ చేయుటలో సిబ్బంది కి ఉన్న సందేహాల పై అవగాహన కల్పించారు. డ్రగ్ స్టాక్ పొసిషన్ ఎప్పటికపుడు చూసుకుంటూ , అవసరమైనపుడు ఇండెంట్ పెట్టుకొని అందరికీ సకాలం లో మందులు అందేలా చూసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా బోనకల్



పీహెచ్సీ నందు 13.03.2026న స్పెషలిస్ట్ క్యాంప్ ను నిర్వహించనున్నారు. కావున మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం వేడుకల లో భాగం గా బోనకల్ గ్రామ సర్పంచ్ గారిని ఆహ్వానించి సన్మానం చేయటం జరిగింది. మరియు వివిధ కేడర్ లలో పనిచేస్తున్న పీహెచ్సీ సిబ్బంది నుండి ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని గుర్తించి వారిని కూడా సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి మెడికల్ ఆఫీసర్ స్వర్ణమార్త, శోభ హెచ్విలు లు ఉదయశ్రీ, అనూష, రమాదేవి నర్సింగ్ ఆఫీసర్ లు రాధాలతఫార్మసీ ఆఫీసర్ నరేంద్ర చారి ఎన్సీడీ డిఎం, ఏఎన్ఎంలు , ఎంఎల్ఎచ్ పీలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

– సర్పంచ్ రుక్మిణి ఉపసర్పంచ్ రామకృష్ణ

– చంద్రుగొండలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ లోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ ఆవరణలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలతో కలిసి స్వచ్ఛభారత్ నిర్వహించారు. అలాగే శిధిలా వ్యవస్థలో ఉన్న నిర్మాణాలను కూల్చివేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం



అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల పంచాయతీ అధికారి ఎండి ఖాన్, కార్యదర్శి ఎల్ ప్రశాంత్, మాజీ జెడ్పిటిసిలు కొనగండ్ల వెంకటరెడ్డి, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు సూరా వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ పుష్ప, పంతులు, బుంగ శ్రీనివాసు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, కాంగ్రెస్ నాయకులు కీసరి కిరణ్ రెడ్డి, కడియాల పుల్లయ్య, ఎస్.కె నాగుల్ మీరా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాఘవపురం అంగన్వాడిలో అన్న ప్రసన్న వేడుకలు...

**చింతకాని ప్రభాత వార్త మార్చి 10:**



మండల పరిధిలోని రాఘవపురం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో కనపర్తి సత్యనారాయణ మోనిక దంపతుల కుమారుడు సాత్విక్ అన్న ప్రసన్న వేడుక ఘనంగా మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంలో, ఉప సర్పంచ్ అబ్బూరి మహేష్ దంపతులు చిన్నారి సాత్విక్ కు అన్న ప్రసన్న వేడుక జరిపించారు, అనంతరం మేకల విష్ణు ప్రియ కు అక్షరాభ్యాసం చేయించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు, ఉపాధ్యాయులు చెన్నకేశవరెడ్డి, అంగన్వాడి కార్యకర్త సిహెచ్ కనకమ్మ, ధర్మపురి ధనలక్ష్మి ్మ, దొబ్బల సుజాత, దొబ్బల బేబీ, నున్న స్వరూప, వడ్డే నారాయణమ్మ, అబ్బూరి శైలజ, దొబ్బల నిర్మల, దొబ్బల లక్ష్మి ్మ, మేకల సంగమ్మ, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కొండపర్తి బాలాజీ, వార్డు సభ్యులు దొబ్బల నరసింహారావు, కంపల్లి రమేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్, కొల్లి వెంకటేశ్వర్లు, మడిమల ఉష, శాంత, గొరిటాల లక్ష్మి ్మ, పయ్యావుల రాధా తదితరులు పాల్గొన్నారు

# ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీల నిరసన

**చంద్రుగొండ ప్రభాతవార్త:** గత నాలుగు వారాలుగా వేతనాలు అందక



కుటుంబ గడపకపోవడంతో చంద్రుగొండ మండలం, సీతాయిగూడెం గ్రామానికి చెందిన ఉపాదిహామి పథకం కూలీలు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిలబడి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ..... నాలుగు వారాలకు పైగా ఉపాధిహామి పథకం పనులకు గ్రామస్తులందరం వెళ్తున్నామని, వారంవారం ఇవ్వాల్సిన కూలీల వేతనాలు అధికారులు ఇవ్వకపోవడం వల్ల పస్తులుంటునామన్నారు. పలుమార్లు అధికారులకు తెలియజేసిన పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక ఎంపిడిఓ కార్యాలయానికి రావాల్సి వచ్చిందన్నారు. అక్కడికి వచ్చిన ఎంపిడిఓ అశోక్ కూలీలకు సర్ది చెప్పి, వెంటనే వేతనాలు వచ్చేలా చూస్తామని చెప్పటంతో కూలీలు వెనుదిరిగారు. ఇదే పరిస్థితి మండలంలోని మిగతా పంచాయతీల్లో సైతం నెలకొందనే విమర్శలున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం కూలీలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడకలు

**కొత్తగూడెం లీగల్, మార్చి 10 ప్రభాతవార్త:** దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు,సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి ఫూలే అని ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,న్యాయవాది సుంకర భానుప్రియ అన్నారు. మంగళవారం సావిత్రిబాయి ఫూలే వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడెం న్యాయవాదుల లైబ్రరీ హాల్ నందు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆమె మాట్లాడుతూ... కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష ్యలు, ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు.నేటి యువతి, యువకులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, యెర్రా కామేష్, మల్లెల ఉష రాణి, అడపాల పార్వతీ, నీలవేణి, గోపీకృష్ణ, ఎర్రపాటి కృష్ణ, మారపాక రమేష్, నాగస్రవంతి, శ్వేత, స్వప్న, సంధ్యారాణి, పద్మకల తదితరులు పాల్గొన్నారు.